జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం 7-1-2025 పేజీ :16






# దీపమే ఆదివాసీలకు ఆరాధ్య దైవం

## పుల్లికాపహచర్ లో జంగుబా యి దేవత




# కడ్తాల్ ఉపసర్పంచ్ నీ సన్మానించిన జడ్పీ మాజీ చైర్ పర్సన్ దంపతులు

**సోన్, జనవరి 06(ప్రజా జ్యోతి)**

సోన్ మండలం కడ్తాల్ గ్రామ ఉప సర్పంచ్ గా ఎన్నికైన పుట్టి అక్షయ సాయిరాం దంపతులను మంగళవారం ఇందిరానగర్ లో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ వి. శోభారాణి, నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు వి. సత్యనారాయణ గౌడ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శోభారాణి సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ గ్రామ ఉపస ర్పంచు గా ప్రజలతో ,పాలకవర్గంతో మమేకమై గ్రామ అభివృద్ధిలో నిస్వార్ధంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు గుర్తుండిపోయేలా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో సమర్ధవంతంగా మీ పాత్ర ఉండాలని పేర్కొ న్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు బర్మ రాజ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# జనవరి 18న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలి.



జన్నారం,జనవరి6(ప్రజాజ్యోతి) జనవరి 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్ అన్నారు. సిపిఐ నిర్వహించే ప్రచార జాత నాలుగవ రోజు జన్నారం మండలానికి చేరుకుంది.మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రచార జాతక నాయకత్వం వహిస్తున్నటువంటి సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు కు జన్నారం మండల కార్యదర్శి దాసరి తిరుపతి, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కొట్టే కిషన్ రావు పూలమాల వేసి జాత ప్రారంభించారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ మాట్లాడుతూ జనవరి 18 ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించినాడే దున్నేవాడికి భూమి దక్కాలని భారత స్వాతంత్రం కోసం నిజాం నవాబులను గద్దదించడానికి తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం నిర్వహించి సుమారు 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగాలు చేసి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి 3000 గ్రామాలను విముక్తి చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. శతజయంతి ఉత్సవాల సందర్భంగా మందమర్రి మండలం రామకృష్ణాపూర్ లో ఈ నెల 10న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జోగుల మల్లయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఖలీందర్ ఆలీఖాన్, లింగం రవి, జిల్లా సమితి సభ్యులు, కామెర దుర్గారాజ్ ,దేవి పోచన్న, చాడ మహేందర్ రెడ్డి, దొడ్డిపట్ల రవీందర్, సిపిఐ నాయకులు, మామిడి విజయ్, కునిగంటి నర్సింగరావు, బియ్యాల రాజేష్ ,బాకం శంకర్, కంచం పోషం, ఉయ్యాల శంకర్, మర్రి సందీప్, టీపుల రవి, తదితరులు పాల్గొన్నారు

# క్రీడల ద్వారా క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు అలవడతాయి



మంచిర్యాల, 6, జనవరి ( ప్రజా జ్యోతి ): క్రీడల ద్వారా క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు అలవడతాయని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు అత్యంత అవసరమని , నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. ట్రినిటీ హై స్కూల్ వార్షిక క్రీడోత్సవాలను మంగళవారం ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రారంభించారు . జ్యోతి ప్రజ్వలనతో పాటు జెండా ఆవిష్కరణ (ఫ్లాగ్ హోస్టింగ్) చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, "ఈ స్కూల్‌కి రావడంతో నా చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు వచ్చాయని, నేను చదువుకునే రోజుల్లో క్రికెట్, ఫుట్‌బాల్ ఆడేవాడిని. క్రీడలు జీవితం లో ఒక భాగం. క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని, శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవ్వడానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయి" అని తెలిపారు. అలాగే గెలుపుఓటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించే మనస్తత్వం క్రీడల ద్వారా వస్తుందని, టీమ్ స్పిరిట్ అలవడుతుందని చెప్పారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా క్రీడల్లో పాల్గొనాలని, క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడడంతో నిజ జీవితంలో వచ్చే ఆటుపోట్లు ధైర్యంగా ఎదుర్కొనే శక్తి లభిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో అపారమైన క్రీడా ప్రతిభ ఉందని, దానిని గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత విద్యాసంస్థలపై ఉందని ఎంపీ అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, క్రీడలను జీవన భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి ) అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి , మాజీ కౌన్సిలర్ హరికృష్ణ , డీసీసీ మాజీ సెక్రటరీ నల్ల రవి గ తదితర నాయకులు పాల్గొని విద్యార్థులను ఉత్సాహ పరిచారు. క్రీడోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలను ఎంపీ తిలకించి, విజేతలైన విద్యార్థులను అభినంది ంచారు. కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన లభించింది.

# రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి..



జన్నారం,జనవరి6(ప్రజాజ్యోతి): రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు కృష్ణ అన్నారు.మంగళవారం రోజున జన్నారం మండలంలోని చింతగూడ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. ఖరీఫ్ పంటల యాజమాన్యం, ఎరువుల వాడకం, కలుపు నివారణ వంటి అంశాలపై రైతులకు వివరించారు. జాతీయ ఆహార భద్రత పథకం కింద వేప నూనె పంపిణీ చేశారు.అనంతరం మండలంలోని చింతగూడ ప్యాక్స్,పొనకల్ సొసైటీ మరియు ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా తప్పనిసరిగా రైతులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎక్కడ కూడా యూరియా నిల్వలు జీరో ఉండకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మరియు సొసైటీ సీఈఓ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్యాలయ సహాయ సంచాలకులు గోపి మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్, చింతగూడ ఏఈఓ లవన్ కుమార్, గ్రామ సర్పంచ్ సుతారి సుమలత వినయ్ ,రోటి గూడ ఉపసర్పంచ్ గాజుల సత్తన్న రైతులు పాల్గొన్నారు



# బెండార లో పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ

వాంకిడి,నవంబర్ 06(ప్రజాజ్యోతి ) వాంకిడి మండల కేంద్రంలోని బెండార గ్రామపంచాయతీలో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పశువైద్య అధికారి డాక్టర్ శరణ్య మేడం ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నాగోసే భాగ్యశ్రీ గారు మరియు ఉప్ప సర్పంచ్ మొహర్లె రమేష్ గారు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు నట్టల నివారణ ఎంతగానో ఉపయోగపడుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది గణపతి, రాజు, నరేష్, వినోద్, లాలజి పాల్గొని పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. అలాగే గ్రామస్తులు వార్డు సభ్యులు అరెందుల కళావతి, నాగోసే అన్నారవు, రాజు, మేకల రమేష్, కిరణ్, సాయి, రాంచందర్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంతో పశువుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, రైతులకు ఆర్థిక నష్టం తగ్గుతుందని నిర్వాహకులు తెలిపారు.

# యువత జరభద్రం " లఘు చిత్రం పోస్టర్లు ఆవిష్కరించిన మంచిర్యాల డిసిపి భాస్కర్

మంచిర్యాల, 6, జనవరి ( ప్రజా జ్యోతి ): సమాజంలో యువత చెడు వ్యసనాలకు బానిసై తమ జీవితాలను ఏ విధంగా నాశనం చేసుకుంటున్నారో అద్దం పట్టే ‹యువత జరభద్రం› అనే లఘ చిత్రాన్ని మంగళవారం మంచిర్యాల డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎ.భాస్కర్ తన చాంబర్ లో ఆవిష్కరించారు . రాష్ట్రపతి అవార్డు గ్రహీత మరియు లఘు చిత్రం సందేశం మార్గదర్శకులు గుండేటి యోగేశ్వర్, తన ప్రియతమ ఉత్తమ ఎన్.సి.సి క్యాడెట్ నార్ల మహేందర్ దర్శకత్వంలో యువత చదువును నిర్లక్ష్యం చేస్తూ తప్పుడు స్నేహాలతో చెడు వ్యాసనలకు అలవాటు పడితే వారి భవిష్యత్తు ఎలా చెడి పోతుందో తెలిపే గంజాయి మద్యం, మాదకద్రవ్యాలు లాంటి మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దు అని తమ లఘుచిత్రం ద్వారా వివరించారు .ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ చిత్రం రూపొందించిన నార్ల మహేందర్ ను, ప్రోత్సహించిన యోగేశ్వర్, నటులు ఆకాష్, అనిల్ ,సాగర్, బృందాన్ని అభినందించారు. ఈ చిత్రాన్ని టీ బ్రేక్ యూట్యూబ్ ఛానల్లో వీక్షించవచ్చని తెలిపారు.



# రాష్ట్రంలో, దేశం లో దళితుల పైన జరుగుతున్న కుల దృహంకార దాడులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డుకట్ట వేయాలి

**ఎస్సీ సంక్షమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింజుపల్లి నర్సింగ్**



**మంచిర్యాల, 6, జనవరి ( ప్రజా జ్యోతి ):** రాష్ట్రంలో, దేశంలో దళితుల పైన జరుగుతున్న కుల దృహంకార దాడులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్డుకట్ట వేయాలని దాడులు చేస్తున్న మూరు?లను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఎస్సీ సంక్షమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింజుపల్లి నర్సింగ్ డిమాండ్ చేశారు. ఎస్సీ సంక్షమ సంఘం తెలంగాణ రాష్ట్రం మహిళల ముఖ్య నాయకురాలుల సమావేశం శ్రీరాంపూర్ లో మంగళవారం నిర్వహించారు . ఈ సమావేశానికి మంచిర్యాల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింజుపల్లి నర్సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, ఈ మధ్యకాలంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ మతోన్మాద బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగంగా మతకలోహాలతో మారణ హోమం సృష్టిస్తుందని, అందులో సామాన్య ప్రజలను బలి అవుతున్నారని అలాంటి నీచపు ఆలోచనలు మానుకోవాలన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన రాజ్యాంగ ని మార్చలేరని మార్చే ప్రయత్నాలను ఎప్పటికప్పుడు అంబేద్కర్ వాదులుగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. అలాగే సంఘ నిర్మాణ కోసం దిశ నిర్దేశం చేసి సంఘ బలోపేతం చేయాలని మహనీయులను ముఖ్యంగా డా .బి ఆర్ . అంబేద్కర్, సావిత్రి బాయి పూలే లను ఆదర్శంగా తీసుకొని సంఘం బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని కోరారు ఈ సందర్భంగా సామాజిక రాజకీయ అవగాహన కలిగిన శ్రీరాంపూర్ ప్రాంతానికి చెందిన కన్నూరి మహేశ్వరి ని ఎస్సీ సంక్షమ సంఘం తెలంగాణ రాష్ట్రం మహిళా విభాగం మంచిర్యాల కార్పొరేషన్ అధ్యక్షురాలుగా ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎన్నికైన మహేశ్వరి కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె నర్సింగ్ నియామక పత్రాని అందించారు. అలాగే శ్రీరాంపూర్ ఏరియా మహిళ విభాగం అధ్యక్షురాలు గా మలం నీలమ్మ ను, ప్రధాన కార్యదర్శులుగా రౌత్ లక్ష్మని, శ్రీరాంపూర్ వాటర్ ట్యాంక్ ఏరియా అధ్యక్ష రాలుగా నిమ్మ లక్ష్మని ఉపాధ్యక్షురాలుగా భేతు విజయ లక్ష్మని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మంచిర్యాల కార్పొరేషన్ అధ్యక్షులు జక్క మొగిలి, నస్పూర్ జోన్ ప్రధాన కార్యదర్శి తర్గల విజయ్ అరుణక్క నగర్ ప్రధాన కార్యదర్శి భోగ శంకర్ మంచిర్యాల కార్పొరేషన్ నాయకులు బండ ఓదెలు సొల్లు కొమురయ్య దార్ల వెంకన్న బేతు రాయమల్లు ,మహిళా నాయకురాలు కన్నూరి మహేశ్వరి,రౌతు లక్ష్మి, మలం నీలమ్మ, నిమ్మ లక్ష్మి, అక్కబత్తుల సువర్ణ ,మంత్రి జ్యోతి, బెతు విజయ లక్ష్మి, మేదరి సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల కార్పొరేషన్ , మున్సిపాలిటీల ముసాయిదా ఓటర్ లిస్టు తప్పుడు తడక

**బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్**



**మంచిర్యాల, 6, జనవరి ( ప్రజా జ్యోతి ):** ఈనెల ప్రచురించిన మంచిర్యాల కార్పొరేషన్ మరియు జిల్లాలోని మున్సిపాలిటీల ముసాయిదా ఓటర్ లిస్టు తప్పులతడకగా తయారు చేశారని బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆరోపించారు. ఈ మేరకు అవకతవకలను సరిచేయాలని కోరుతూ మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి మంచిర్యాల ఆర్డీవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యన మాటాడుతూ, ఇంతవరకు మంచిర్యాల కార్పొరేషన్ లో డివిజన్ లో రూట్ మ్యాప్ ఇవ్వలేదని ,ఒక్కో డివిజన్లో డివిజన్ కు సంబంధం లేని అనేక ఓట్లు ప్రచురితమయ్యాయన్నారు . డివిజన్ బౌండరీకి సంబంధం లేకుండా ఇతర ప్రాంతాల్లో ఓటు ముసాయిదాలో గత చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఏ ఒక్క డివిజన్ లో , వార్డులలో బిఎల్వోలు సరైన రీతిలో విధులు నిర్వహించకపోవడంతో ఈ పరిస్థితి దాపురించిందని, మరికొద్ది ప్రాంతాల్లో అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై వారికి అనుకూలంగా ముసాయిదాను తయారు చేశారని ఆయన ఆరోపించారు. మంచిర్యాల కార్పొరేషన్ లో ఇప్పటివరకు భారతీయ జనతా పార్టీకి ముత్యా ఓటర్ లిస్టు కార్డు ఇవ్వలేదని , పలుసార్లు సంప్రదించగా కేవలం సాఫ్ట్ మాత్రమే అందించి ఎన్నికల అధికారి చేతులు దులుపుకున్నారని ఇది ఎంత వరకు సమంజసం అన్నారు రాజకీయ పార్టీలకు ముసాయిదా ఓటర్ లిస్ట్ ఇచ్చే బాధ్యత మీకు లేదా అని ఆయన ప్రశ్నించారు అవసరమైతే కొంత సమయం పెంచైన ఓటర్ లిస్టులో ఉన్న అవకాతవకలను సరి చేయాలని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గామా అశోక్, సీనియర్ నాయకులు బెల్లంకొండ మురళి, కాసెట్టి నాగేశ్వరరావు, మంత్రి రామయ్య, గర్మిళ్ల జోన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అంకితంగా పని చేయాలి: అజ్మీరా శ్యామ్ నాయక్



**ఆసిఫాబాద్ టౌన్, జనవరి 6 (ప్రజాజ్యోతి):** జైనూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్‌కు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆత్మ కమిటీ చైర్మన్ రాథోడ్ రమేష్‌ను కూడా శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమాన్ని జైనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ ముఖీద్ ఆధ్వర్యంలో నిర్వహించగా, నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మండలానికి చెందిన సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధికి పాలకవర్గం సేవలు ప్రశంసనీయం

**ప్లాంట్ ఈడీ చిరంజీవి**

**జైపూర్, జనవరి 6 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండలంలోని గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో పాలకవర్గం కీలక పాత్ర పోషిస్తోందని ప్లాంట్ ఈడీ చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా మండల పాలకవర్గాన్ని పవర్ ప్లాంట్ లోకి ప్రత్యేకంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజల సంక్షమానికి పాలకవర్గం చేపడుతున్న చర్యలు అభినందనీయమని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ప్లాంట్ గ్రామాల మధ్య సమన్వయం మరింత బలపడాలని, ప్రజాసమస్యల పరిష్కారానికి కలిసి పనిచేయాలని సూచించారు.పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ,ప్లాంట్ యాజమాన్యం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, మౌలిక వసతుల మెరుగుదల కోసం తమ కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూన భాస్కర్,ఉప సర్పంచ్ ఇరిగిరాల శ్రావణ్ కుమార్,వార్డు సభ్యులు సతీష్,నవీన్ నాయకు,మాజీ ఎంపీటీసీ మంతెన లక్ష్మణ్,అంబల్ల సంపత్ రెడ్డి,రవీందర్ రెడ్డి,లింగయ్య, అరిగెల శ్రీనివాస్,ప్రశాంత్ రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

# మంచిర్యాల పట్టణ మార్కెట్లో ఎంపీ గడ్డం వంశీకృష్ణ పర్యటన

**పాత కార్యకర్తలతో కప్ చాయ్ ...సరదా కబుర్లు**



**మంచిర్యాల, 6, జనవరి (ప్రజా జ్యోతి ):** మంచిర్యాల పట్టణ మార్కెట్లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మంగళవారం ఉదయం పర్యటన చేశారు .మంచిర్యాల పట్టణ మార్కెట్ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా రతన్ లాల్ చాయ్ హోటల్లో ప్రజలు, పార్టీ కార్యకర్తలతో కలిసి చాయ్ తాగుతూ పట్టణంలోని సరదా కబుర్ల తో విశేషాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. అలాగే కూరగాయల మార్కెట్లో వ్యాపారులను పలకరించారు. స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలు, అవసరాలపై ఎంపీ సానుకూలంగా స్పందించారు. ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# వీఎస్ఎస్ నిధులతో రెండు బోర్వెల్ ఏర్పాటు



**జైపూర్, జనవరి 6: (ప్రజా జ్యోతి):** అటవీ వికాస్ సంఘం (వన సంరక్షణ సమితి వీఎస్ఎస్)కు ప్రభుత్వం కేటాయించిన రూ.3 లక్షల నిధులతో జైపూర్ మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామపంచాయతీ దుబ్బపల్లిలో రెండు బోర్‌వెల్లు ఏర్పాటు చేశారు.వాటర్ ప్లాంట్,స్మశాన వాటిక సమీప ప్రాంతాల్లో బోర్‌వెల్ తవ్వకాలు మంగళవారం పూర్తి చేశారు.గ్రామ ప్రజలకు తాగునీటి కొరత లేకుండా వీఎస్ఎస్ నిధులతో రెండు బోర్వెల్ ను గ్రామంలో ఏర్పాటు చేయడం సంతోషదగ్గ విషయమని సర్పంచ్ అన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సహకారంతో గ్రామాన్ని ప్రత్యేక అభివృద్ధి బాటలో నడిపిస్తామని అన్నారు.రానున్న రోజుల్లో పవర్ ప్లాంట్‌లో గ్రామ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కామెర రాజమల్లు, ప్రశాంత్, భానుచందర్, బానేష్, కుమ్మరి రాజకుమార్, జనగామ పోచయ్య, కామెర గౌరమ్మ, కుమ్మరి సుందరమ్మ, కామెర రాధ, లింగాల స్వామి, మాల్కారి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజుకు చేరిన మంచిర్యాల సిమెంట్ కంపెనీ కార్మికుల రిలే నిరాహార దీక్షలను

**కార్మికుల పోరాటాలకు సంఘీభావం తెలుపుతున్న పలువురు**



**మంచిర్యాల, 6, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా లోని మంచిర్యాల సిమెంట్ కంపెనీ (ఎంసీసీ) అకాల తొలగింపు అలాగే కార్మికులకు సర్వీస్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎంసీసీ గెట్ ముందు సోమవారం నుంచి ప్రారంభించిన కార్మికులు, వారి కుటుంబ సభ్యుల రిలే నిరాహార దీక్ష మంగళవారం రెండవ రోజుకు చేరుకున్నది . వీరి రిలే నిరాహార దీక్షలకు, పోరాటాలకు పలువురు సంఘీభావం తెలిపారు .ఈ సందర్భంగా రిలే నిరాహార దీక్షలో కూర్చున్న వారు ,కార్మికులు డిమాండ్లతో కూడిన ప్లే కార్డ్ లు పట్టుకుని తమ డిమాండ్లను పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు . ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ, మంచిర్యాల సిమెంట్ కంపెనీ (ఎంసిసి ) గతంలో మూతపడటంతో వందలాది మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయి రోడ్డున పడ్డారని అన్నారు . తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. సర్వీస్ బెనిఫిట్ లోనే భాగంగా రిట్రెంచ్మెంట్ విధానం ద్వారా కంపెనీ యాజమాన్యం అకాలంగా తొలగించిన కార్మికులందరికీ ఒక్కొక్కరికి సర్వీస్ నష్టాన్ని 50 లక్షల వరకు జీవిత పరిహారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఈ కంపెనీలో యాజమాన్యం ఆధీనంలో ఉన్న ప్రభుత్వ ఆదనపు కబ్జాకు గురి అయిన భూమి సర్వే నంబరు 324 లోని 10 ఎకరాలు, సర్వే నెంబర్ 357 లోని రామ్ మందిర్ వద్ద 3.25 ఎకరాలు ఉన్నాయని ఇందులో ప్రతి కార్మికునికి ఇంటి స్థలం కోసం 2 గుంటల వంతున స్థలం ఇవ్వాలని కోరారు. కంపెనీ పునరుద్ధీకరణకు తగు విధానపరమైన చర్యలను తీసుకొని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలతో ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చేయాలని, సిక్ అయిన ఈ కంపెనీపై న్యాయ విచారణ జరిపించాలని, తిరిగి ఈ కంపెనీని యథావిధిగా నడిపించడానికి ప్రభుత్వాల ద్వారా ప్రత్యేక సహాయం చర్యలు చేపట్టాలన్నారు. మంచిర్యాల జిల్లాకే తలమానికమైన ఈ ఏకైక కంపెనీని పూన ప్రారంభించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా కార్మికులు, కార్మిక కుటుంబాలు కోరారు.

# సమ్మక్క సారమ్మ జాతర్ల సందర్భంగా మంచిర్యాల పట్టణం గోదావరి నది తీరంలో దుకాణాల సముదాయాలకు బహిరంగ వేలం

**మంచిర్యాల, 6, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల పట్టణం గోదావరి నది తీరంలో అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగే సమ్మక్క సారమ్మ జాతర్ల సందర్భంగా ప్రతి ఏడాది దుకాణాల సముదాయాలకు బహిరంగ వేలం పాటలను నిర్వహిస్తారు. అందులో భాగంగా ఈనెల మంచిర్యాల పట్టణం గోదావరి నది తీరంలో 28 నుంచి 31 వరకు జరిగే సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా కొబ్బరికాయలు, పూజా సామాగ్రి ,తై బజార్ నిర్వహణ, లడ్డు, పులిహోర, పేలాలు, కోళ్ల విక్రయం, శీతల పానీయాలు, అమ్ముకునే హక్కు, కొబ్బరి ముక్కలు, బెల్లం, అమ్మవారి, వస్త్రాలు, ప్రోగు చేయుట హక్కు కోసం గోదావరి నది తీరాన మంగళవారం బహిరంగ వేలంను దేవాదాయ శాఖ అధికారులు జి వేణుగోపాల్ గుప్తా, కార్య నిర్వహణ అధికారి ముక్తా రవి మంచిర్యాల పట్టణ సమక్షంలో నిర్వహించారు. ఈ వేలం దేవాదాయ శాఖ అధికారులు జి వేణుగోపాల్ గుప్తా, కార్య నిర్వహణ అధికారి ముక్తా రవి మంచిర్యాల పట్టణ సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఇందులో అధిక సంఖ్యలో చిన్న,మధ్య ఇతర వ్యాపారస్తులు , ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంచిర్యాల పట్టణ కార్యనిర్వహణాధికారి ముక్తా రవి గత 2024 లో జరిగిన బహిరంగ వేలం రూపాయల వివరాలను అదే విధంగా ఈ ఏడాది 2026 లో అనగా ఈనెల 28 నుంచి 31 వరకు జరిగే జాతర సందర్భంగా నిర్వహించే బహిరంగ వేలం రూపాయలను వివరించారు.





# జిల్లా కలెక్టర్ ను కలిసిన మంచిర్యాల డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథ రెడ్డి

**మంచిర్యాల, 6, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మంచిర్యాల డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా ఆయన చాంబర్ లో కలిశారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ కోటపల్లి మండల అధ్యక్షుడు మహేష్ ప్రసాద్ తివారి, బొప్పారం సర్పంచ్ జెల్ల సమ్మక్క వెంకట స్వామి, నాగంపేట సర్పంచ్ విశాల్ ప్రసాద్ తివారిలు కలిసిన వారిలో ఉన్నారు.

# కామన్ పల్లి మేదర సంఘం కమిటీ ఎన్నిక



**జన్నారం,జనవరి6(ప్రజాజ్యోతి):** జన్నారం మండలం కామన్ పల్లి, దేవుని గూడా గ్రామాలకు చెందిన మేదర సంఘం కార్యవర్గాన్ని మంగళవారం రెండు గ్రామాల సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఒడిపల్లి సురేష్, ప్రధాన కార్యదర్శిగా నీలి నర్సింగం, కోశాధికారిగా కోడి జుట్టు రాజన్న, ప్రచార కార్యదర్శిగా మదిరే రవీందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.ఎన్నికైన నూతన కమిటీని సభ్యులు శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు.మేదరుల సమస్యల పరిష్కారం కోసం శాయ శక్తుల కృషి చేస్తామన్నారు.

# అఖిలభారత విశ్వకర్మ మహాసభ ఆధ్వర్యంలో బీసీ ఉద్యమకారులకు సన్మానం



**మంచిర్యాల, 6, జనవరి ( ప్రజా జ్యోతి ):** అఖిలభారత విశ్వకర్మ మహాసభ ఆధ్వర్యంలో బీసీ ఉద్యమకారులకు మంచిర్యాల పట్టణంలోని బిఎన్ ఆర్వీఎస్ జిల్లా కార్యాలయంలో సన్మానం చేశారు .మంచిర్యాల పట్టణంలోని బిఎన్ ఆర్వీఎస్ జిల్లా కార్యాలయంలో అఖిలభారత విశ్వకర్మ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగంటి శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో ఇటీవల బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా మంచర్ల సదానందం అలాగే బీసీల రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పోరాడుతున్న గుమ్ముల శ్రీనివాస్ లను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ, అఖిలభారత విశ్వకర్మ మహాసభ ఆధ్వర్యంలో సన్మానించడం పై హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు . రాబోయే రోజుల్లో బీసీ కులాలను సంఘటితం చేసి రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేస్తామని తెలియజేశారు. సన్మానించిన సందర్భంగా విశ్వకర్మ మహాసభ సంఘ సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు వారు ఉద్యమ వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంబోజు శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, ఎర్రోజు సాయిరాం లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సొమ్మును అప్పనంగా మింగేస్తున్న అధికారులు



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జనవరి 06 ప్రజా జ్యోతి :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పేరుతో అవినీతిమయం విద్యార్థులు పాఠశాలలో హాస్టల్లో ఉన్నా లేకున్నా ఉన్నట్లుగానే చూపిస్తూ ప్రభుత్వ ధనాన్ని అప్పనంగా మింగేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు లేకపోవడం తో అవినీతి అధికారులు విచ్చలవిడిగా తమకు ఉన్నటు వంటి బ్యాక్ గ్రౌండ్ని ఉపయోగిం చుకుంటూ అవినీతి సొమ్మును అప్పనంగా మింగేస్తున్న వైనం కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని వివిధ మండలాల్లో ఉన్నటువంటి ప్రభుత్వ హాస్టల్లో హాజరు శాతం లేకపోయినా ఉన్నట్లు రికార్డులు సృష్టిస్తూ బిల్లులు చేస్తూ అప్పనంగా ప్రభుత్వ సొమ్మును మింగేస్తున్న అవినీతి అధికారులపై చర్యలు వెంటనే చేపట్టాలని విద్యార్థి తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సాక్షత్తు చట్టసభలోనే జిల్లా కేంద్రం లోని అవినీతి అధికారిపై చర్చించడం అంటేనే ఏ మేరకు జిల్లాలో అధికారులు అవినీతిమయంలో కురుక్కుపోయారు అనడంలో సందేహం లేదంటున్న స్థానికులు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కొమరం భీం జిల్లా కేంద్రంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను వెంటనే విధుల నుండి తొలగించి అవినీతి రహితంగా జిల్లాను తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది జిల్లా ఉన్నతాధికారులే అవినీతికి పాల్పడుతుంటే ఇక కింది స్థాయి అధికారుల అవినీతి దేవుడెరుగు ప్రభుత్వం ప్రజల కోసం ప్రభుత్వ పథకాల పేరుతో ధనాన్ని మంజూరు చేస్తే ప్రజలకు అందకుండానే అధికారుల చేతిలో అవిరైపోతున్న ప్రభుత్వ ధనం పేద ప్రజల కోసం ప్రభుత్వ హాస్టళ్లు విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు హాస్టల్ మంజూరు చేస్తే స్థానిక పేద ప్రజల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించకుండా విద్యార్థులకు అన్యాయం చేస్తు పిల్లలకు అమాయకత్వం బానిసత్వాన్ని నేర్పుతున్న ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్య సక్రమంగా అందించకపోతే బానిసత్వం పెరిగిపోతుంది జిల్లా అభివృద్ధి లో ఆమడ దూరం లో నే ఉండటానికి కారణం జిల్లాలో నాణ్యమైన విద్యందకపోవడమే ప్రధాన కారణం ప్రశ్నించకపోవడం ఉపాధ్యాయులు హాస్టల్ విద్యార్థులకు సరిగా విద్యా బోధన అందించకపోవడమే ప్రధాన కారణం విద్య నేర్చుకుంటే తెలివిగా ప్రశ్నించడం మొదలు అవుతుంది కనుక హాస్టల్ విద్యార్థులను విద్యార్థులుగా చూడకుండా సరైన రీతిలో విద్యా బోధన అందించకుండా ఓ కాపలా మిగిలిపోతున్న ఉపాధ్యా యులు హాస్టల్ విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన హాస్టల్ ఉపాధ్యాయుల పనితీరులో మార్పు రాకపోతే అభివృద్ధి శూన్యం ప్రభుత్వం తక్షణమే హాస్టల్లో పర్యవేక్షంచి విద్యార్థులకు నాణ్యమైన విద్య మౌలిక వసతులు కల్పించాలని కోరిన స్థానికులు

# వార్డుల వారిగా ఓటరు జాబితాపై ఈ నెల 9వ తేదీలోగా అభ్యంతరాలు అందించాలి

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి జనవరి 06 ప్రజా జ్యోతి :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా వార్డుల వారిగా ఓటరు జాబితాపై ఈ నెల 9వ తేదీ లోగా అభ్యంతరాలు అందించాలని కొమరం భీమ్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, (రెవెన్యూ) ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల ప్రదేశాల విషయంలో అభ్యంతరాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీలకు సంబంధించిన ముసాయిదా ఓటరు జాబితా ప్రకటించడం జరిగిందని, జాబితాలో పొందుపరిచిన వివరాలను ప్రతి ఓటరు పరిశీలించు కోవాలని తెలిపారు. జాబితాలో పేర్లపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల తొమ్మిదవ తేదీలోగా వ్రాతపూర్వకంగా సమర్పించాలని తెలిపారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో 13 వేల 905 మంది ఓటర్లు ఉండగా 24 పోలింగ్ కేంద్రాలు, కాగజ్ నగర్ మున్సిపాలిటీలో 51 వేల 25 మంది ఓటర్లు ఉండగా 83 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఏ వార్డులో ఉన్న ఓటరు అదే వార్డులో ఉండేలా వార్డు అధికారులు, బూత్ స్థాయి అధికారులు క్షత్రస్థాయిలో సమాచారం సేకరించడం జరుగుతుందని, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఈ నెల 10వ తేదీన తుది ఓటరు జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి ఏజెంట్లు ఓటరు జాబితా పై సహకరించాలని, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల ప్రాంతాలపై అభ్యంతరాలు ఉన్నట్లయితే వెంటనే సమర్పించాలని, ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని తెలిపారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. టి పోల్ యాప్ లో వార్డుల వారీగా ఓటరు జాబితా పరిశీలించుకోవచ్చు అని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే వార్డులో ఉండే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూతు స్థాయి ఏజెంట్లు సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీల కమిషనర్లు గజానన్, రాజేందర్, పట్టణ ప్రణాళిక అధికారి యశ్వంత్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నేరాలను ముందుగానే నివారించాలి

**సంక్రాంతికి ఊరెళ్తున్నారా? పోలీసులకు సమాచారమివ్వండి**

**విలువైన వస్తువులు లాకర్లలోనే భద్రపరుచుకోండి**

**జిల్లా వాసులకు ఎస్పీ నీతిక పంత్ విజ్ఞప్తి**



**ఆసిఫాబాద్, జనవరి 06 (ప్రజాజ్యోతి):** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సొంతూళ్లకు వెళ్లే జిల్లా వాసులకు జిల్లా ఎస్పీ నీతిక పంత్ కీలక సూచనలు చేశారు. పండుగ సెలవుల్లో ఇళ్లకు తాళాలు వేసి ఎక్కువ రోజులు బయటికెళ్లే వారు.. వెళ్లే ముందు తప్పనిసరిగా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఆమె కోరారు. పండుగ వేళ చాలామంది కుటుంబ సమేతంగా ఊర్లకు వెళ్తుంటారని, ఇదే అదనుగా భావించి దొంగలు చోరీలకు పాల్పడే అవకాశముందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రయాణానికి ముందే సమీపంలోని పోలీస్ స్టేషన్లోగానీ, బీట్ ఆఫీసర్కు గానీ సమాచారం ఇస్తే.. పెట్రోలింగ్లో భాగంగా సిబ్బంది ఆయా ఇళ్లపై ప్రత్యేక నిఘా ఉంచుతారని తెలిపారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు నగదు, బంగారం, ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచరాదని ఎస్పీ ప్రజలకు హితవు పలికారు. వాటిని బ్యాంకు లాకర్లలో లేదా ఇతర సురక్షిత ప్రాంతాల్లో భద్రపరుచుకోవడం ఉత్తమమని సూచించారు. ఈ చిన్నపాటి జాగ్రత్తలు పాటించడం ద్వారా చోరీలను నివారించవచ్చని, తద్వారా పండుగను ప్రశాంతంగా జరుపుకోవచ్చని పేర్కొన్నారు. ఆధునిక పోలీసింగ్ అంటే కేవలం నేరాలు జరిగిన తర్వాత స్పందించడం మాత్రమే కాదని, నేరాలను ముందుగానే నివారించడం కూడా అని ఆమె అభిప్రాయపడ్డారు. పండుగ సీజన్లో శాంతిభద్రతల పరిరక్షణకు, మీ ఇళ్ల భద్రతకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని, ఇందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. అత్యవసర సమయంలో వెంటనే డయల్ 100కు ఫోన్ చేయాలని పేర్కొన్నారు.

# నస్పూర్ ఏరియా ఎన్నికల ఇన్చార్జి నియామకం



**నస్పూర్, 6, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా కేంద్రం లోని నస్పూర్ పట్టణంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల నస్పూర్ ఏరియా ఎన్నికల ఇన్చార్జిగా నస్పూర్ పట్టణానికి చెందిన వేముల కిరణ్ ను నియమించారు . నస్పూర్ ఏరియా ఎన్నికల ఇన్చార్జి నియామక పత్రాన్ని అందజేశారు .ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, మంచిర్యాల జగిత్యాల జోన్ ఇంచార్జ్ కాదశి రవీందర్, మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కకు ఘన సన్మానం



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 6ప్రజా జ్యోతి:** డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కను బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నాథ్ రమేష్ ఆసిఫాబాద్లోని క్యాంపు కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు హాజరై ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్, మాలి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగోశే శంకర్ పటేల్, ఆర్ఎంపీ వైద్యుల సంఘం మండల కార్యదర్శి కమ్మల వెంకన్నతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ, బీసీ వర్గాల సంక్షమం, కార్మికులు, రైతులు, పేదల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. అన్ని సంఘాల ప్రతినిధులు ఐక్యంగా పనిచేస్తే సమాజంలో సమానత్వం, సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

# బొగ్గు గని అధికారుల మాదిరిగానే బొగ్గు గని కార్మికులకు కూడా బేషరతుగా 25 లక్షల గ్రాట్యూటీని చెల్లించాలి



**మంచిర్యాల, 6, జనవరి ( ప్రజా జ్యోతి ):** బొగ్గు గని అధికారులకు చెల్లించే మాదిరిగానే బొగ్గు గని కార్మికులకు కూడా బేషరతుగా పెరిగిన 25 లక్షల గ్రాట్యూటీని చెల్లించాలని ఐఎన్‌టీయూసీ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు మంగళవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జెట్టి శంకర్రావు మాట్లాడుతూ, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి.జనక్ ప్రసాద్, ఆదేశాల మేరకు ఎన్‌సిడబ్లు ఏ (నాన్ ఉఎక్షక్యుటివ్) కార్మికులు, ఉద్యోగులకు ఆర్థిక లాభం చేకూర్చాలనే సదుద్దేశంతో ఐఎన్‌టీయూసీ యూనియన్ జాతీయ స్థాయిలో కృషి చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం 25 లక్షల గ్రాట్యూటీకి కనీసం 50 శాతం ఐడిఏ ఉండాలనే షరతుతో కోల్ ఇండియా సంస్థ సర్కులర్‌ను సోమవారం (ఈ నెల5న) విడుదల చేసిందన్నారు. ఈలెక్కన, ఎన్‌సిడబ్లు.ఏ(నాన్ ఉఎక్షక్యుటి) కార్మికులకు ఐదు సంవత్సరాల వేతన ఒప్పంద కాలంలో కేవలం 23.1 శాతం విడిఏ మాత్రమే ఉండటం వల్ల ఈ గ్రాట్యూటీ ప్రయోజనం వారికి వర్తించడం లేదన్నారు .అయితే, ఎగ్జిక్యూటివ్ అధికారులకు పది సంవత్సరాల పే-రివిజన్ కారణంగా ఇప్పటివరకు 9 సంవత్సరాల్లో 51.3 శాతం విడిఏ పెరిగిందని , అందువల్ల వారికి ఈ నెల నుంచి డిసెంబర్ 2026 వరకు 25 లక్షల గ్రాట్యూటీ వర్తిస్తుందన్నారు .గతంలో ఎప్పుడూ గ్రాట్యూటీ సీలింగ్‌ను డిఏతో లింక్ చేయలేదని కానీ ఈసారి కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఐడిఏతో లింక్ చేసి, ఎక్కువ సంఖ్యలో కార్మికులకు ఈ ప్రయోజనం దక్కకుండా 25 లక్షల గ్రాట్యూటీ సీలింగ్‌ను పెంచిందని తమ యూనియన్ తీవ్రంగా విమర్శిస్తోందన్నారు .బొగ్గు గని అధికారులకు ఎలా వర్తిస్తుందో, అలాగే బొగ్గు గని కార్మికులకు కూడా బేషరతుగా 25 లక్షల గ్రాట్యూటీ వర్తింపజేయాలని తమ యూనియన్ తరపున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం, కోల్ ఇండియా యాజమాన్యంతో మాట్లాడుతా ... ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ అలగే వెజ్ బోర్డు హామీ ఈ అంశాన్ని ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ అలగే వెజ్ బోర్డు సభ్యుడు బి.జనక్ ప్రసాద్ దృష్టికి మంగళవారం తీసుకెళ్ళడం జరిగిందని సభ్యుడు బి.జనక్ ప్రసాద్ ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు తెలిపారు. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి, అలాగే కోల్ ఇండియా యాజమాన్యంతో త్వరగానే తీసుకెళ్ళి పరిస్కరిస్తానని హామీ ఇచ్చారు.

# శ్మశానవాటిక రోడ్డుకు 25 లక్షల నిధులు మంజూరు



**జైపూర్: జనవరి 6 (ప్రజా జ్యోతి):** గ్రామ ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదుర్కొంటున్న గంగవ్వ తోవ శ్మశానవాటిక రోడ్డు సమస్యకు పరిష్కారం లభించింది. జైపూర్ మండలంలోని ఇందారం గ్రామంలో స్మశాన వాటిక రోడ్డు సమస్య ఉందని గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఫయాజుద్దీన్ ఇటీవల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుళ్లగా, వెంటనే స్పందించిన ఆయన సుమారు 25 లక్షల రూపాయలతో మెటల్ రోడ్డు మంజూరు చేశారని సర్పంచ్ తెలిపారు.గ్రామ ప్రజలు గంగమ్మ తల్లి సమీపంలోనే ఉండి కూడా తగిన రహదారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని వివరించడంతో మంత్రి సానుకూలంగా స్పందించారని అన్నారు, ఈ సందర్భంగా గురువారం సర్పంచ్ ఉప సర్పంచ్ శివ,ఏఈ,కాంట్రాక్టర్,అలాగే ఇందారం గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి గంగవ్వ తోవ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. త్వరలోనే పనులు ప్రారంభించి రోడ్డు నిర్మిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు.

# రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మందమర్రి టౌన్ జనవరి 6, ప్రజా జ్యోతి:** రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండలంలో గల టోల్ ప్లాజా వద్ద 37వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు - 2026 పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో బెల్లంపల్లి ఎ.సి.పి. రవికుమార్, జాతీయ రహదారుల సంస్థ జి.ఎం.(టి) డ పి.డి._.ఎన్. అజయ్ మణికుమార్ లతో కలిసి వాహనదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రత నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని, సురక్షతంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా యువత మరణానికి గురవుతు న్నారని, ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణంగా తెలుస్తుందని తెలిపారు. వాహనాన్ని వేగంగా నడపడం, పరిమితికి మించి లోడ్ తో ప్రయాణించడం కారణంగా వాహనాలు అదుపు తప్పుతాయని, అందువలన ప్రమాదం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణించడం, జాతీయ రహదారిపై వాహనాలను నిలుపుదల చేయడం, పశువులను రహదారిపైకి వదలడం చేయవద్దని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, తద్వారా ప్రమాదాలను నియంత్రించవచ్చని తెలిపారు. జాతీయ రహదారుల సిబ్బంది రహదారి నియమ, నిబంధనలను పాటించేలా వాహనదారులకు అవగాహన కల్పించాలని, రహదారులపై పని చేసే సిబ్బంది సైతం పని చేసే సమయంలో సేఫ్టీ కిట్స్ ధరించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ సరైన కండిషన్ లో ఉన్న వాహనాన్ని మాత్రమే ఉపయోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ చేస్తూ మొబైల్ లో మాట్లాడవద్దని, ట్రాఫిక్ భద్రత నియమాలను పాటించాలని తెలిపారు. జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో తనిఖీలు చేపడుతున్నామని, రహదారులపై వేగ నియంత్రణ కొరకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచికలు ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మూడు అభివృద్ధి భవనాలకు స్థలం కేటాయింపు

**జైపూర్: జనవరి 6 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండలంలోని బెజ్జాల గ్రామంలో మహిళా భవన్,ఆహార ధాన్యాల నిల్వ గోదాం, జీవనోపాధి కార్యకలాపాలకు సంబంధించిన మూడు భవనాల నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థల పరిశీలన చేపట్టారు.గ్రామాభివృద్ధి లక్ష్యంగా మండల అధికారులు ఈ పరిశీలన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం.సీ పంచాయితీ సెక్రటరీ, గ్రామ పాలన ఆఫీసర్ తో కలిసి సర్పంచ్ గ్రామ పరిధిలో విస్తృతంగా పర్యటించి, భవనాల నిర్మాణానికి అనువైన స్థలాలను పరిశీలించారు. గ్రామ ప్రజల అవసరాలు, భవిష్యత్ అభివృద్ధి అవకాశాలు, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే అంశాలను పరిగణనలోకి తీసుకొని మూడు భవనాల నిర్మాణానికి సరైన స్థలాలను గుర్తించి అధికారికంగా కేటాయించారు. మహిళా భవన్ నిర్మాణం ద్వారా గ్రామ మహిళలకు సమావేశాలు నిర్వహించుకునేందుకు, వివిధ శిక్షణ కార్యక్రమాలు చేపట్టేందుకు, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కేంద్రంగా ఉపయోగపడనుంది. అదే విధంగా ఆహార ధాన్యాల నిల్వ గోదాం ఏర్పాటు వల్ల ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే ధాన్యాలను సురక్షతంగా నిల్వ చేయడంతో పాటు, అవసరమైన సమయంలో పంపిణీ సులభతరం కానుంది.జీవనోపాధి కార్యకలాపాలకు సంబంధించిన భవనం ద్వారా గ్రామ యువతకు, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. కుటీర పరిశ్రమలు, చిన్నతరహా వ్యాపారాలు ప్రారంభించేందుకు అవసరమైన వసతులు అందుబాటులోకి రానున్నాయి.ఈ కార్యక్రమంలో వేముల స్రవంతి రాజనర్సయ్య,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా కేంద్రం లో విద్యుత్ సబ్బంది " ప్రజా బాట "

**మంచిర్యాల, 6, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా కేంద్రం లో ప్రభుత్వ ఆదేశాల మేరకు నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం సంబంధిత విద్యుత్ అధికారులు, సిబ్బంది "ప్రజా బాట" పట్టారు. ఇందులో భాగంగా ఈ ప్రజాబాట కార్యక్రమాన్ని మంచిర్యాల డివిజన్, మంచిర్యాల సబ్ డివిజన్, మంచిర్యాల సర్కిల్, మంచిర్యాల సెక్షన్ టౌన్ వన్ పరిధిలో మంగళవారం నిర్వహించారు. విద్యుత్ సిబ్బందికి , వినియోగదారులకు పలు అంశాలపై అవగాహనను కల్పించారు. ప్రతి వినియోగదారుడు అలాగే సిబ్బంది కూడా భద్రతా నియమాలను తప్పని సరిగా పాటించాలన్నారు . ఇంట్లో ఎర్త్ రాడును తప్పనిసరిగా వాడాలని అదే విద్యుత్ వినియోగంలో మీ ప్రాణాలకు రక్షగా ఉంటుందన్నారు. ప్రమాదాన్ని ముందే పసిగట్టాలని, సురక్షతంగా పనిచేయడానికి రక్షణ బెల్టు, హెల్మెట్లను వినియోగించాలని, రక్షణ పరికరాలను ఉపయోగిస్తూ వ్యక్తి నైపుణ్యంతో పని చేయాలని, మీ నిర్లక్ష్యమే మీకు అపాయమని మీ ముందు జాగ్రత్త మీకు భద్రత అని వివరించారు. ఈ సందర్భంగా సంబంధిత విద్యుత్ అధికారులు, సిబ్బంది "ప్రజా బాట" లో భద్రత నియమాలకు సంబంధించిన ఫ్లెక్సీలను ఆయా కాలనీలో ప్రదర్శిస్తూ విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు.



# మామూళ్ల మత్తులో ఉన్నారా! నిద్ర మబ్బులో ఉన్నారా

+ ఫిర్యాదులు కాగితాలకే పరిమితం అవుతున్నాయి:తిరుపతి + అక్రమ బిల్డింగ్ కట్టడి, బిల్డింగ్ పై చర్యలు తీసుకోవాలి
+ కోర్టులో కేసు పెండింగ్ ఉంది:భూ బాధితుడు + మీడియా పత్రికలలో వస్తే మాత్రం న్యాయం జరుగుతుందా:ఆ అధికారుల తైలి



**ఆసిఫాబాద్, జనవరి 06 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలానికి చెందిన భూ బాధితుడు దుర్గం తిరుపతి న్యాయం చేసే అధికారులందరూ మామూళ్ల మత్తులో ఉన్నారా.. నిద్ర మబ్బులో ఉన్నారా అని మండిపడ్డారు. తనకు సంవత్సరాలుగా న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.భూ బాధితుడు తిరుపతి మాట్లాడుతూ..కోర్టు వివాదంలో ఉన్న సర్వే నెం117లోని భూమిలో అక్రమ నిర్మాణం చేసి ఉన్న ఇంటి నిర్మాణానికి తేదీ 13/11/25న బిల్డింగ్ పర్మిషన్ ఇచ్చిన కార్యదర్శి, ఎంపివో పై చర్య తీసుకుని బిల్డింగ్ పర్మిషన్ రద్దు చేయాలని భూ బాధితుడు తిరుపతి కోరారు.దుర్గం బిఖ్యు, ధావు పేరుపై వాంకిడి శివారు నంద సర్వే నెం117 విస్తీర్ణం 52x60 ఫీట్ల స్థలం కలదని అన్నారు.ఇట్టి స్థలాన్ని ఓ వ్యక్తి ఫోర్జరీ,నకిలీ వేలిముద్రలతో ఆక్రమించారని ఆరోపించారు.ఇట్టి స్థలాన్ని అక్రమ చేయగా అక్రమన సంబంధికులైన వారిపై తనతల్లి కోర్టులో కేసు వేసిందన్నారు. కోర్టులో కేసు పెండింగ్ లో ఉండగా ఆక్రమణవ్యక్తి 14/3/24.న మరో వ్యక్తికి విక్రయించి దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేయించానారని ఆరోపించారు. ఆక్రమణ వ్యక్తి రిజిస్ట్రేషన్ తో +o1 భవన నిర్మాణానికి అనుమతి కొరకు వాంకిడి గ్రామపంచాయతీ కార్యదర్శి శివ కుమార్‌కి దరఖాస్తు చేయగా కార్యదర్శి శివకుమార్ పర్మిషన్ లేదని నోటీసు ఇచ్చారన్నారు. అయిన అక్రమ కట్టడి బిల్డింగ్ ఆగడం లేదని వాపోయారు. ఇందులో కొందరి రాజకీయ నాయకుల అస్తం తోనే అధికారులు తనకు న్యాయం చేయడం లేదని, తాను ఇచ్చిన దరఖాస్తులు అన్ని చెత్తకుప్పల్లో పడేస్తున్నారా లేదా నిప్పుల్లో తగలేస్తున్నారా అని అనుమానించారు. దీనిపై పంచాయతీ కార్యదర్శిని,ఎంపిడిఒ ని అడిగితే నిర్లక్ష్యంగా అహంకార పూరిగా సమాధానాలు ఇస్తున్నారని తెలిపారు. బోడి పత్రికలలో మీడియాలో వస్తే ఏమవుతుందని తనను ఎగతాళి,చిన్నచూపు సైతం చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.తల్లి భూమికి సంబంధించిన పత్రాలు గ్రామపంచాయతీ కార్యదర్శికి ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి పర్మిషన్ ఇవ్వలేదని సమాచారం ఇచ్చినారని పేర్కొన్నారు. చంద్రశేఖర్ పర్మిషన్ లేక పోయిన భవన నిర్మాణం పనులు సాగించి నిర్మించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.చంద్రశేఖర్ నిర్మిస్తున్న భవనాన్ని కోర్టు తిధు తీర్పు వచ్చేవరకు ఎలాంటి పనులు చేయకుండా నిలిపి వేయాలని తేదీ 30/12/2024న కార్యదర్శి నోటీసు ఇవ్వడం జరిగిందని తెలిపారు.కోర్టును సైతం ధిక్కరణ చేయడం ఏంటని భావించారు. అక్రమ కట్టడానికి కోర్టులో కేసు పెండింగులో ఉందన్నారు. కేసు పెండింగులోనే ఉండగా బిల్డింగ్ నిర్మాణం కొనసాగు తోందన్నారు. న్యాయం కోసం సంవత్సరాలు, రోజులు, అధికారులు పాతవారు పోయి కొత్తవారు వస్తున్నా తనకు న్యాయం దరికి చేరడం లేదని కన్నీటి పర్యంతం అయ్యారు. ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలకు విచారణ జరిపించాలని ఇకనైనా న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. మరో సంచికలో మరింత సమాచారం భూ బాధితుడి ఆవేదన ప్రజాజ్యోతి లో!.

## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో డివిజన్ ల డ్రాఫ్ట్ ఓటర్ జాబితా హడావుడి



**నస్పూర్,డిసెంబర్ 6, ప్రజా జ్యోతి :** ఎస్సీ సంక్షమా సంఘం మహిళ విభాగాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం శ్రీరాంపూర్ లో నిర్వహించిన సమావేశంలో ఎస్సీ సంక్షమ సంఘం మంచిర్యాల కార్పొరేషన్ మహిళ విభాగం అధ్యక్షురాలుగా కన్నూరి మహేశ్వరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింజపల్లి నర్సింగ్ మాట్లాడుతూ, సంఘ నిర్మాణం, బలోపేతం కోసం చేయావలసిన ప్రయత్నాలను వివరించారు. సామాజిక, రాజకీయ అవగాహన కలిగిన శ్రీరాంపూర్ ప్రాంతానికి చెందిన కన్నూరి మహేశ్వరి ని ఎస్సీ సంక్షమ సంఘం మంచిర్యాల కార్పొరేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినంధనియమన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్, మంచిర్యాల కార్పొరేషన్ అధ్యక్షులు జక్కు మొగిలి , మంచిర్యాల కార్పొరేషన్ నాయకులు బండ ఓదెలు, సొల్లు కొమరయ్య, దార్ల వెంకన్న, బెతు రాయమల్లు, మహిళా నాయకురాల్లు కన్నూరి మహేశ్వరి, రౌతు లక్ష్మ, మలం నీలమ్మ, నిమ్మ లక్ష్మ , అక్కబత్తుల సువర్ణ , మంత్రి జ్యోతి, బెతు విజయ లక్ష్మ, మేదరి సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 6 ప్రజా జ్యోతి:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆసిఫాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే ఆదేశించారు.మున్సిపల్ ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, కేంద్రాల్లో ఏర్పాట్లు, మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్ను వసూలు అంశాలపై సోమవారం కలెక్టరేట్ లో అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్లు, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ నెల 8వ తేదీ వరకు ఓటరు జాబితాపై అభ్యంతరాలు స్వీకరించి పరిష్కరించాలన్నారు. ఒకే కుటుంబంలోని ఓటర్లు ఒకే వార్డులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆసిఫాబాద్ లో 20 వార్డులు, కాగజ్ నగర్ మున్సిపాలిటీలో 30 వార్డులకు గాను పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పనకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీలో ఇంటి పన్ను, ఇతర పన్నులు 100 శాతం వసూలు చేయాలని, అన్ని వార్డుల్లో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు గజానన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## సుగుణక్క హైదరాబాద్‌లో రాష్ట్ర నేతలతో భేటీ, కాంగ్రెస్ బలోపేతంపై చర్చ



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 02 ప్రజా జ్యోతి ::** ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల చైర్మన్ నగరిగారి ప్రీతం, కరీంనగర్ జిల్లా గ్రంథాలయం చైర్మన్ సత్తు మల్లేష్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె నేతలను శాలువాలతో సన్మానం చేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భేటీలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలు, రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలు, అలాగే జిల్లాలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై విస్తృతంగా చర్చ జరిగింది. సుగుణక్క ఆ ప్రధాన నేతలతో కాంగ్రెస్ పార్టీని ఆసిఫాబాద్ జిల్లాలో మరింత బలోపేతం చేసేందుకు సూచనలు, సలహాలు అందించాలని కోరారు.

## కే.కే ఓ.సీ.పీ పై హెచ్.ఎం.ఎస్ గేట్ మీటింగ్..



**మందమర్రి, జనవరి 02(ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియా కేకే 2 ప్రాజెక్ట్ గని పై హెచ్ఎంఎస్ నాయకులు బెద్దల విజయ్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం ఉదయం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యూనియన్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ ముందుగా యూనియన్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల కార్మికులకు అండగా ఉన్న యూనియన్ హెచ్ఎంఎస్ మాత్రమే అని అన్నారు. కే.కే ఓసీపీ లోని కార్మికులకు హెచ్.ఆర్.ఏ వచ్చేంతవరకు తమ పోరాటం ఆగదని అన్నారు. మహిళ కార్మికుల కోసం వారి హక్కుల కోసం నిలిచిన హెచ్ఎంఎస్.లో మహిళా కార్మికులు పెద్ద సంఖ్యలో చేరుతున్నారని శుక్రవారం యూనియన్ లో చేరిన మహిళల కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ ఇంచార్జ్ వెల్ది సుదర్శన్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పార్వతి రాజిరెడ్డి, భువన చంద్ర, శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి, సెక్రటరీ అశోక్, కేకే ఓసీపీ పిట్ సెక్రటరీ మౌనిక, పుల్లూరి మహేష్, దుర్గం రామ్ చెందర్, రతన్ సింగ్, సంతోష్, ప్రదీప్, అశోక్, బెద్దల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ పథకంతో నిరుపేద కుటుంబానికి సొంతిల్లు

**కాగజ్ నగర్ రూరల్: జనవరి 02(ప్రజా జ్యోతి):** కాగజ్‌నగర్ పట్టణంలోని మున్సిపాలిటీ వార్డు నంబర్ 22లో ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇంటికి శుక్రవారం ముగ్గు కార్యక్రమం నిర్వహించారు. గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ (జి ప్లస్ వన్) నిర్మాణంతో ఈ ఇల్లు పూర్తి కావడంతో గృహ యజమాని వాయిదా బేగం కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వార్డు తాజా మాజీ కౌన్సిలర్ లావణ్య శరత్ ముదిరాజ్, ఏ, వన్ ఎలక్ట్రానిక్స్ తాయరు, సర్వేయర్‌లకు వాయిదా బేగం చిరు సన్మానం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలవుతున్న ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు లేని నిరుపేదలకు ఇల్లు కలగడం, కొద్దిపాటి భూమి ఉన్న పేదలకు జి ప్లస్ వన్ ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ గారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మాజీ డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్‌కు ఘన సన్మానం



**ఆసిఫాబాద్ టౌన్, జనవరి 6 (ప్రజాజ్యోతి):** మాజీ డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్‌ను వాంకిడి మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఆసిఫాబాద్‌లోని వారి నివాసంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి వాంకిడి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విశ్వప్రసాద్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం, ప్రజాసేవ కోసం విశ్వప్రసాద్ గారు చేసిన సేవలు అనిర్వచనీయమని కొనియాడారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా, డీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించిన సమయంలో పార్టీని బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. అలాగే, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి విశ్వప్రసాద్ గారు చేసిన సేవలు ప్రశంసనీయమని నాయకులు అన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన అనుభవం, మార్గదర్శకత్వం కాంగ్రెస్ పార్టీకి ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. సన్మాన కార్యక్రమం అనంతరం కొక్కిరాల విశ్వప్రసాద్ గారు మాట్లాడుతూ, తనను ఈ విధంగా గౌరవించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు ఈ గౌరవం చెందుతుందని పేర్కొంటూ, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జైపూర్ గ్రామ అధ్యక్షులు మొహర్లే తిరుపతి, బెండరా గ్రామ అధ్యక్షులు పందురాంగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీకోడే సంతోష్, సెండే అన్నరావు, కోలే గిర్మాజీ, హనుమతు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో



**జైపూర్: జనవరి 6 (ప్రజా జ్యోతి) :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మంగళవారం మండల అభివృద్ధి అధికారి పరిశీలించారు.జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక పర్యటన నిర్వహించారు. పంచాయితీ కార్యదర్శి పావని, గ్రామ సర్పంచ్ రామగిరి రామన్నతో కలిసి గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సమగ్రంగా పరిశీలించి, పలు సూచనలు అందించారు.ఎంపీడీవో, నిర్మాణ పనుల నాణ్యత, సకాలంలో పూర్తి చేయాలన్నారు, పేద కుటుంబాల కల నెరవేరేలా, భవన నిర్మాణ పనులు నాణ్యతతో, నిరంతర పర్యవేక్షణలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయితీ సర్పంచ్ రామన్న, పంచాయితీ కార్యదర్శి పావని కూడా ఎంపీడీవో సూచనల ప్రకారం తదుపరి చర్యలను అమలు చేయనున్నట్లు తెలిపారు.గ్రామస్థులు, ఈ పర్యటన ద్వారా నిర్మాణ పనుల వేగం, నాణ్యతపై అవగాహన పెరిగినదని, త్వరలో పూర్తి స్థాయి నివాసాలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక అధికారులు, ఎంపీడీవో సూచనలతో గ్రామ అభివృద్ధికి కొత్త పునాది వేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంలో ఎంపీడీవో, పేద కుటుంబాల జీవితాలను మెరుగుపరచే ప్రణాళికలపై కూడా చర్చ చేశారు.

# నిషేధిత చైనా మంజా విక్రయిస్తే కఠిన చర్యలు



**రామకృష్ణాపూర్, జనవరి 6 (ప్రజా జ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని పలు దుకాణాలను పట్టణ ఎస్సై భూమేష్ మంగళవారం తనిఖీ చేసి దుకాణ యజమానులకు ప్రభుత్వ నిషేధిత చైనా మాంజాను అమ్మకూడదని గతంలో పతంగులకు చైనా మాంజా వాడటం వలన పలువురు గాయాలపాలయ్యారని, కొందరు ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. యువకులు, పిల్లలు పతంగులు ఎగరేసే సమయంలో చైనా మాంజాను ఉపయోగించవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జంగు,ఓంకార్‌తో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై ఉద్యమిస్తాం

**యు.ఎస్.పి.సి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు జాడి రాజన్న...**



**జన్నారం,జనవరి6(ప్రజాజ్యోతి):** ఉద్యోగ ఉపాధ్యాయులకు సమస్యల పరిష్కారానికై ఉద్యమిస్తామని జన్నారం మండలానికి చెందిన యు ఎస్ పి సి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు జాడి రాజన్న అన్నారు.మంగళవారం రోజు హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన నాలుగు డి.ఏ లను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్న జి.పి.ఎఫ్, సరెండర్ లీవ్ మొదలైన బిల్లులను వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పదవి విరమణ చేసిన ఉద్యోగుల ఉపాధ్యాయులకు రావలసిన బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. పి.ఆర్.సి గడుగు పూర్తి అయి రెండు సంవత్సరాలు గడిచిన ప్రభుత్వం పి.ఆర్.సి పై ప్రకటన చేయకపోవడం శోచనీయం అన్నారు .వెంటనే మెరుగైన ఫిట్మెంట్ తో పిఆర్సి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కలిసి వచ్చే సంఘాలతో నెల ఆఖరిలోగా ఉద్యమ కార్యచరణ తేదీలను ప్రకటిస్తామని ,దానికి సంబంధించిన నిర్ణయం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ తెలుపుతుందని అన్నారు.



# ఈ నెల 18 న ఖమ్మం జరుగు సిపిఐ వందేళ్ళ ఉత్సవాల బహిరంగ సభ ను విజయవంతం చేయాలి

**కలవేన శంకర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు**

**మంచిర్యాల, 6, జనవరి ( ప్రజా జ్యోతి ):** ఈ నెల 18 న ఖమ్మం జరుగు సిపిఐ వందేళ్ళ ఉత్సవాల బహిరంగ సభ ను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ కోరారు. మంచిర్యాల జిల్లా సిపిఐ పార్టీ కార్యాలయం లో ఈ నెల 18 న ఖమ్మం జరుగనున్న సిపిఐ వందేళ్ళ ఉత్సవాల బహిరంగ సభ పోస్టర్ ను కలవేన శంకర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని జీ రామ్ జీ పేరుతో 100 రోజుల పనిని పాతరేసే విధంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు పోవడం దుర్మార్గం అన్నారు . గాంధీ ల పేరు లేకుండా చేస్తూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్మూలించే దిశగా ప్రయాణించడం సరైనది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ఈ దేశానికి స్వాతంత్రం తెచ్చిన గాంధీ కేంద్ర ప్రభుత్వానికి దుర్మార్గుడిలా గాంధీని చంపిన గాడ్సే ఈ దేశ భక్తులుగా వ్యవహరించడం ఇంతకంటే దౌర్భాగ్యం ఇంకోటి లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,మేకల దాసు, కలిందర్ అలీ ఖాన్, జోగుల మల్లయ్య, లింగం కొట్టే కిషన్‌రావు, చాడ మహేందర్‌రెడ్డి, సందీప్‌లు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యంగా పంచాయతీ పాలన

**ప్రతి వార్డులో సమస్యల పరిష్కారమే ధ్యేయం**

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 6:ప్రజా జ్యోతి:** దోడ్డీగూడ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా నూతన సర్పంచ్ మాడవి నాగోరావు, ఉపసర్పంచ్ దుర్గం భీంరావు నాయకత్వంలో దోడ్డీగూడ బస్టాండ్ వద్ద చెడిపోయిన బోర్‌వెల్‌కు మరమ్మత్తులు చేపట్టి, పైప్‌లైన్ పనులు నిర్వహించారు. బోర్‌వెల్ చెడిపోవడంతో ఆ ప్రాంత ప్రజలు కొంతకాలంగా తాగునీటి సమస్యను ఎదుర్కొంటుండగా, దీనిపై స్పందించిన గ్రామపంచాయతీ తక్షణమే చర్యలు తీసుకుంది. పనులు పూర్తి కావడంతో స్థానికులకు మళ్లీ తాగునీటి సరఫరా అందనుంది. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ప్రతినిధులు మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి వార్డులో ఉన్న సమస్యలను గుర్తించి దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే గ్రామపంచాయతీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని వివరించారు. నూతన సర్పంచ్ మాడవి నాగోరావు, ఉపసర్పంచ్ దుర్గం భీంరావు మాట్లాడుతూ, ప్రజలు ఇచ్చిన నమ్మకానికి తగిన విధంగా పనిచేస్తామని చెప్పారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా పంచాయతీ వెంటనే స్పందించేలా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో రాజకీయాలకు తావులేకుండా అందరికీ సమాన న్యాయం చేస్తామని స్పష్టం చేశారు.



# గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసింది



పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మంచిర్యాల, 6,జనవరి (ప్రజాజ్యోతి ): గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ విమర్శించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ కాలేజ్ ను మంగళవారం పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ సందర్శించారు. విద్యార్థులు లేరనే సాకుతో ఈ డిగ్రీ కాలేజ్ ను నిర్మల్ తరలించిన విద్యా శాఖ అధికారులు.ఈ విషయాన్ని విద్యార్థులు, కాలేజ్ సిబ్బంది ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన పెద్దపల్లి ఎంపీ డిగ్రీ కాలేజ్ ను మంచిర్యాల లోనే కొనసాగించాలని విద్యాశాఖ అధికారులను కోరడంతో తిరిగి మంచిర్యాలలోనే డిగ్రీ కాలేజీని కొనసాగిస్తున్నారు. విద్యార్థుల కష్టాలను తెలుసుకొని వెంటనే స్పందించిన పెద్దపల్లి ఎంపీకి ధన్యవాదాలు తెలిపి విద్యార్థులు, కాలేజ్ సిబ్బంది శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వ స్కూల్స్ కాలేజీలకు పక్కాభవనాలు నిర్మించక పోవడంతో రాష్ట్రంలోని చాలా గురుకులాలు అద్దె భవనాలను కొనసాగుతున్నాయని, విద్యార్థుల సమస్యలు పట్టించుకోలేదని, గత బిఆర్ఎస్ సర్కార్‌కు కమిషన్ల పై ఉన్న శ్రద్ధ రాష్ట్ర అభివృద్ధిపై లేకుండా పోయిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు దగ్గర నుంచి మొదలుకుంటే మిషన్ భగీరథ, గత ప్రభుత్వ పథకాల్లో అన్నింటిలో కమిషన్లు దండుకున్నారని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలను ప్రైవేట్ బిల్డింగ్స్ లో కొనసాగిస్తూ కోట్ల రూపాయల రెంట్లు మాట్లాడుకుని కమిషన్లు దోచుకున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక విద్యకు మంచి ప్రియారిటీ ఇచ్చి విద్యారంగంలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని, విద్యాసంస్థలకు పక్కా భవనాలు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. చదువుతోనే పిల్లల ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా మీ వెంట నేనుంటా నని పెద్దపల్లి ఎంపీ వంశీ క్రిష్ణ హామీ ఇచ్చారు.

# పశువుల కాపారిగా ఉంటూ అడవుల కాపారిగా మారాను 100 ఎకరాల్లో స్వచ్ఛందంగా కానుక చెట్లను నాటి పెద్ద వృక్షలుగా తయారు చేశాను

**బోధంపల్లి పాత కన్నెపల్లి మధ్యలో రోడ్డుకిరువైపులా పైడి తంగేళ్లు చెట్లను పెంచాను**

**అప్పటి కాగజ్ నగర్ ఎఫ్డిఓ నాగనాథ్, సబ్ ఎఫ్డిఓ అశోక్ కుమార్ నన్ను బెజ్జూర్ లో ఘనంగా సన్మానించారు**

**2001 నుండి ఇప్పటివరకు అడవుల రక్షకుడిగానే ఉంటున్నాను**

**పేదవాడిని జిల్లా అటవీ శాఖ అధికారులు నాపై కనికరించి గవర్నమెంట్ ఫారెస్ట్ వాచర్ పోస్ట్ ఇవ్వాలి పూల బోయిన పోశయ్య**









జనవరి 26,సిర్పూర్(టి)నియో జకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని కౌటాల మండలం బోధంపల్లి గ్రామానికి చెందిన పూల బోయిన పోశయ్య తండ్రి బొందియాలు మాట్లాడుతూ... గత 2021 సంవత్సరము నుండి పశువుల కాపారిగా ఉంటూ అడవుల కాపారిగా మారడం జరిగిందని అన్నారు. 2021 సంవత్సరంలో అడవులు మొత్తం నరికివేతకు గురి కావడంతో అడవులపై ఆసక్తి కలిగి పశువులను కాసుకుంటూ అడవులను కాపాడుకుంటూ వచ్చానని అన్నారు. దాదాపు 100 ఎకరాల్లో స్వచ్ఛందంగా కానుగా మొక్కలను నాటి పెద్ద పెద్ద వృక్షలుగా తయారు చేశానని అన్నారు.బోదంపల్లి, పాత కన్నేపల్లి మధ్యలో రోడ్డుకి ఇరువైపులా పైడి తంగేళ్లు అనే చెట్లను పెంచానని అన్నారు. గతంలో ఉన్నటువంటి అటవీ శాఖ అధికారులు ఎఫ్డిఓ నాగ నాథ్,సబ్ ఎఫ్డీఓ అశోక్ కుమార్ తనను బెజ్జూర్ తీసుకువెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించి సత్కారించారని అన్నారు. 2021 నుండి ఇప్పటి వరకు అడవుల సంరక్షకుడిగానే ఉన్నానని తెలిపారు.తమది నిరుపేద కుటుంబమని ఇద్దరు కుమారులు ఒక కుమార్తె కలరని పేదవాడినని ఇంటి ఆర్థిక పరిస్థితులు బాగా లేక ఉపాధి కరువై జీవితం భారమై కుటుంబాన్ని పోషించుకోవడానికి ఎన్నో అవస్థలు పడుతున్నానని జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులతో పాటు జిల్లా అటవీ శాఖ అధికారు లు తనపై కనికరించి ఇంటి ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఫారెస్ట్ డిపార్మెంట్లో ఫారెస్ట్ వాచర్ పోస్ట్ ఇప్పించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.



# ప్రజల సహకారంతోనే రోడ్డు భద్రత సాధ్యం

**జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన**

ఆసిఫాబాద్, జనవరి 06 (ప్రజాజ్యోతి): జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమాలలో భాగంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, వాహనదారుల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లు పెంపొందించడం, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించాలనే అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించేందుకు మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు.ఈ మోటార్ సైకిల్ ర్యాలీ ద్వారా ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ఎంత ముఖ్యమో, హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను ఎలా కాపాడుకోవచ్చో ప్రజలకు వివరించారు.రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా ప్రాణనష్టం జరుగుతున్న నేపథ్యంలో, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అధిక వేగాన్ని నియంత్రించాలని, వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని పోలీస్ అధికారులు ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా యువత, విద్యార్థులు, వాహనదారుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెరిగి, ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని ఎస్పీ అన్నారు. ప్రజల సహకారంతోనే రోడ్డు భద్రత సాధ్యమని, ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించి సురక్షిత ప్రయాణానికి తోడ్పడాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

# ఖమన పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం

**అంధకారంలోఅంబెడ్కర్ విగ్రహం బౌద్ధ సమాజ్ అధ్యక్షుల ఆవేదన**



ఆసిఫాబాద్, టౌన్ జనవరి 6 ప్రజా జ్యోతి: వాంకిడి మండలం, ఖమన గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం రాత్రి సమయంలో పూర్తిగా అంధకారంలో మునిగిపోతుండటం స్థానికుల ఆవేదనకు కారణమైంది. గ్రామస్తులు ఈ సమస్యను పలు సార్లు ప్రతిపాదించగా, గ్రామ కార్యదర్శి, సర్పంచ్, ఉపసర్పంచ్‌లను అనేకసార్లు నంప్రదించినప్పటికీ, ఇప్పటివరకు విగ్రహం వద్ద సరైన లైట్ల ఏర్పాటు జరగలేదు. స్థానిక పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది వర్గ సమాజానికి గౌరవాన్ని కలిగించలేదని, స్థానిక బౌద్ధ సమాజ్ అధ్యక్షుడు జాడి శేఖర్ అన్నారు. ఆయన వ్యాఖ్యలు: అంధకారంలో ఉన్న విగ్రహం వర్గ సమాజానికి అగౌరవాన్ని కలిగించదు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి. గ్రామస్థులు మరియు బౌద్ధ సమాజ్ సభ్యులు అధికారులు తక్షణమే సమస్యను గమనించి, విగ్రహం వద్ద లైట్ల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే, సర్పంచ్, ఉపసర్పంచ్ ప్రజల సమస్యలపై ఆసక్తి చూపకపోవడం, స్థానిక కార్యదర్శి కూడా గమనించకపోవడం వల్ల ప్రజల్లో అసంతృప్తి కలిగింది. స్థానికులు, బౌద్ధ సమాజ్ సభ్యులు గ్రామంలో వర్గ సమాజ గౌరవానికి సంబంధించిన ఈ సమస్యపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## రీజియన్ చైర్మన్ దేవులపల్లి రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన లయోన్స్ ఇంటర్నేషనల్ రీజియన్ కాన్ఫరెన్స్ లో ప్రధాన అతిథిగా పాల్గొన్న లయన్ గోపాల్ రావు

**సంబర్ 6, సిర్పూర్(టి) నియో జకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజక వర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలం లయోన్స్ క్లబ్ ఆఫ్ కొత్తపేట రీజియన్ చైర్మన్ దేవులపల్లి రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రీజియన్ 12 సమ్మేళన లాయన్స్ ఇంటర్నేషనల్ రీజియన్ కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని క్లబ్ అడ్మినిస్ట్రేటర్ లా అండ్ రతన్ గైన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా లయన్ గోపాల్ రావు పాల్గొన్నారు.లయన్స్ క్లబ్ ద్వారా పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం,ఆరోగ్య సేవలు, పర్యావరణసం రక్షణ, వన్యప్రాణుల రక్షణ, అవగాహన అన్నదాన రక్తదాన శిబిరాలతో పాటు ఉచిత ఆంబులెన్స్, ఉచిత బాడీ ఫ్రీజర్లు, హెల్త్ క్యాంపుల నిర్వహణ కార్యక్రమాలు అదేవిధంగా కిమ్స్ ఆస్పత్రిలో ప్రతి మంగళవారం కంటి పరీక్ష శిబిరాలు ఉచిత మోతీబిందు ఆపరేషన్ లు ప్రతి ఆదివారాలు బస్టాండ్ లో ఉచిత షుగర్ ఆ బీపీ చెకప్‌లు సేవలు నిర్వహిస్తున్న సందర్భంలో డాక్టర్ కొత్తపల్లిఅనిత, శ్రీనివాస్ అమోఘ సహకారంతో ఉన్నతస్థాయి చేరి వివిధ సేవాకార్యక్రమాల విజయా లకున లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మ న్ దేవులపల్లి రాజయ్య ఆధ్వర్యం లోనిర్వహించిన లయన్స్ ఇంటర్నే షనల్ కాన్ఫరెన్స్ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా పాల్గొన్న లయన్ గోపాల్ రావు పి ఎం జె ఎఫ్ ఏరియా లీడర్ జిఏటి వ్యక్తి గత పురస్కారాల పాటు ఈ క్రింది పురస్కారాలు అడ్మినిస్ట్రేటర్ లయన్ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఎంజెఎఫ్ కు సర్టిఫికేట్ ఆఫ్ అప్రిషి యేషన్బెస్ట్ ప్రెసిడెంట్,లయన్ రత న్ గైన్ కు గ్రేనెస్ట్ సెక్రటరీ, లయన్




అరుణ్ కుమార్‌కు లోయబెస్ట్, ట్రెజరర్, లయన్ రవికుమార్‌కు వర్మకుల పురస్కారాలు బెస్ట్ హెల్త్ క్యాంపెన్స్ పర్మనెంట్ ప్రాజెక్టేషన్ డయాబెటిస్ ప్రోగ్రామోస్ట్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రామోస్ట్, హంగార్ రిలీఫ్ ప్రోగ్రామోస్ట్, హ్యూమనిటేరియన్ ప్రోగ్రామిస్ట్ ఐ క్యాంప్ ప్రోగ్రాం ప్రధాన సహకారులు లయన్స్ క్లబ్ సభ్యుల కృషి ఫలితంగా దక్కిందని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అడ్మినిస్ట్రేటర్ లయ న్ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షరాలు లయన్ రతన్ గైన్, సెక్రటరీ అరుణ్ కుమార్ లోయ, ట్రెజూరర్ రవి కుమార్ వర్మ, డైరెక్టర్ లయన్ లక్ష్మణ్, డైరెక్టర్ డాక్టర్ అనిత, సభ్యులు బసంతి కుమార్ లయన్ ఉపాధ్యాయులు జెడ్సి లయన్ ఫ్లాపు, నాగేష్ లయన్ కే సతీష్ కుమార్ లయన్ డాక్టర్ భాను ప్రసాద్ లయన్ జె సాయి కిరణ్ గౌడ్ లయన్ చిల్వేరు సుధాకర్ లయన్ డాక్టర్ కే రమేష్ లయన్ పి వెంకటేష్ లయన్ సమంత టీచర్ లయన్ అనన్య గైన్ ఇతరులు పాల్గొన్నారు.పాల్గొ న్న ప్రతి ఒక్కరికి పేరుపేరు నా ధన్యవాదాలు తెలిపిన లయన్ క్లబ్ అధ్యక్షరాలు లయోన్స్ రతన్ గైన్

## ఇసుక ట్రాక్టర్ ప్రమాదం: గోలేటి డ్రైవర్ మృతి



**కొమురం భీం, జనవరి 6:ప్రజా జ్యోతి:** కొమురం భీం జిల్లా, రెబ్బెన మండలం పరిధిలోని గోలేటి టౌన్ షిప్ సమీపంలోని కైరిగూడ వాగు వద్ద ఈ రోజు ఉదయం ఇసుకలోడుతో వాగు నుండి పైకి ఎక్కుతున్న సమయంలో ఒక ట్రాక్టర్ తిరగబడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ వెంకటేష్ (భగత్ సింగ్ నగర్, గోలేటి), అక్కడికిక్కడే మృతి చెందాడు. ప్రత్యక్షదర్శులు తెలిపారు, ట్రాక్టర్ మెల్లగా పైకి ఎక్కుతున్న క్రమంలో ఏదో తాకిడి వల్ల ట్రాక్టర్ తన నియంత్రణ కోల్పోయి తిరగబడింది. దురదృష్టవశాత్తూ, డ్రైవర్ కాస్త సహాయం లేకుండానే మృతిచెందాడు. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు. వాహనంలోని లోడును, డ్రైవర్ పరిస్థితిని, మరియు ప్రమాదానికి కారణమైన మార్గ పరిస్థితులను గుర్తించడానికి ఘన పరిశీలన జరుగుతోంది. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. స్థానికులు ఇలాంటి ప్రమాదాలను నివారించడానికి రోడ్డు మార్గాలను మరింత సురక్షతంగా చేయాలని, ట్రక్కుల లోడింగ్ విధానాలను కఠినంగా పరిశీలించాల్సిన అవసరాన్ని అధికారులు గమనించాల్సిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## తహసీల్దార్ పై కలెక్టరుకు పిర్యాదు..

**చెన్నూరు జనవరి 06(ప్రజాజ్యోతి) :** తమ భూ సమస్యను పరిష్కరించాలని పలుమార్లు చెన్నూరు తహసీల్దార్ కు విన్నవించినా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ తమను పట్టించుకోవడం లేదని జిల్లా కలెక్టరుకు చెన్నూరు తహసీల్దార్ పై పిర్యాదు చేసినట్లు పట్టణానికి చెందిన బోగే మధునయ్య పేర్కొన్నారు. చెన్నూరు మండలం ఆదివార్ పేట శివారు సర్వే నెం 76లో తమకున్న ఏడెకరాల భూమిలో కొంత భాగాన్ని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గత కొన్నేళ్లుగా అధికార బలంతో ఆక్రమించగా, హద్దులు ఏర్పాటు చేయాలంటూ చెప్పురలిగేలా కార్యాలయం చుట్టూ తిరిగామని, తహసీల్దార్ తీరుపై విసిగి జిల్లా కలెక్టరు కుమార్ దీపక్ కు తమ గోడు విన్నవించగా ఆయన సమస్యను పరిష్కరించాలని తహసీల్దార్ ను అదేశించినట్లు మధునయ్య తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సమస్య తీరుతుందని ఆశ పడిన తమకు నిరాశే మిగిలిందని, నెల



రోజులు గడుస్తున్నా కలెక్టర్ ఆదేశాలను భేఖాతరు చేస్తూ తహసీల్దార్ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నాడని, నిరుపేదలమైన మేము ఐదేళ్లుగా న్యాయపోరాటం చేస్తున్నా తహసీల్దార్ స్పందించకపోవడం సమంజసం కాదని భాదితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ గోడును ఆలకించి తమ భూమికి హద్దులు ఏర్పాటు చేసి తమకు న్యాయం చేయాలని భాదితుడు మధునయ్య అధికారులను వేడుకుంటున్నాడు.

## ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగకు ఘన సన్మానం



**ఆసిఫాబాద్, జనవరి 6 (ప్రజా జ్యోతి):** ఆసిఫాబాద్ జిల్లా మార్కెట్ కమిటి చైర్మన్ ఇరుకుల మంగ ను ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్యాంనాయక్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ, సామాజిక నేతలు, స్థానికులు పాల్గొన్నారు. జైనూర్ మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పెందోర్ ప్రకాష్, ద్దు సుభాష్ సహా ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై చైర్మన్ ప్రతిభకు, సమాజానికి చేసిన సేవలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సన్మాన కార్యక్రమంలో చైర్మన్ ఇరుకుల మంగ రైతులు, వ్యాపారులు మరియు స్థానికులకు వాణిజ్య రంగంలో అందించిన సేవలను గుర్తిస్తూ, రాజకీయ మరియు సామాజిక నాయకులు అభినందనలు తెలిపారు. స్థానికులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఆహ్వానిస్తూ, నాయకుల హాజరుతో మరింత గౌరవప్రదంగా మారిందని పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదాల భద్రతపై బా లికలకు అవగాహన కల్పించిన అధికారులు

**ఆదిలాబాద్ బ్యూరో,జనవరి 6, (ప్రజా జ్యోతి):** జాతీయ రోడ్డు భద్రత మాసో త్సవంలో భాగంగా పట్టణం లో ని ప్రభుత్వ బాలికల పాఠశాల (భూక్తపూర్), ప్రభుత్వ పాఠశా ల (బొక్కలగూడ) లో రోడ్డు భ ద్రతా అవగాహన కార్యక్రమా న్ని నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో రోడ్డు భద్రత నియమా లు, ట్రాఫిక్ సంకేతాలు, సురక్ష త ప్రయాణ విధానాలు, ద్విచ క్ర వాహనాల వినియోగంలో హెల్మెట్



ప్రాముఖ్యత, వాహనా లను అతివేగంగా నడపడం వ ల్ల కలిగే ప్రమాదాలు వంటి అం శాలపై విద్యార్థులకు అవగాహ న కల్పించారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలన్నా రు. చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలి గితే ప్రమాదాలను నివారించ వచ్చని తెలిపారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చి, ఉదాహ రణల ద్వారా అవగాహన క ల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రవాణా శాఖ నుండి హరింద్ర కుమార్, నిహారిక, ర మేష్ రెడ్డి, సుధాకర్, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నా రు.

## నకిలీ ట్రేడింగ్ బ్రోకర్‌పై కేసు నమోదు

**రామకృష్ణాపూర్, జనవరి 6 (ప్రజా జ్యోతి):** షేర్ ట్రేడింగ్‌లో అధిక లాభాలు వస్తాయని నమ్మించి రామకృష్ణాపూర్, బెల్లంపల్లి, మంచిర్యాల, మందమర్రి ప్రాంతాలకు చెందిన 11 మంది నుండి ఒక్కొక్కరి వద్ద నుంచి 2 లక్షల చొప్పున మొత్తం 22 లక్షల రూపాయలు వసూలు చేసిన అంబడిపెల్లి దామోదర్‌పై రామకృష్ణాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ట్రా పేరుతో డబ్బులు తీసుకుని తిరిగి చెల్లించకుండా మోసం చేశాడని బాధితులు ఫిర్యాదు చేశారని ఇలాంటి మోసపూరిత స్కీములు నమ్మవద్దని, సమాచారం వెంటనే పోలీసులకు అందించాలని పట్టణ ఎస్సై భూమేష్ తెలిపారు.

# కలెక్టర్ సమీక్ష సమావేశం

**రాజకీయ పార్టీ ప్రతినిధులతో వేరు వేరు సమావేశం**

**ఓటరు జాబిత, అభ్యంతరాల స్వీకరణ,తుది జాబితా ప్రచురణ పై చర్చ**

**నిర్ణిత గడువులోగా పూర్తిచేయాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్**



**నిర్మల్, జనవరి 06 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి రూపొందించిన ముసాయిదా ఓటరు జాబితాపై ఉన్న అభ్యంతరాలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీలకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ వేరు వేరుగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా తయారీ, అభ్యంతరాల స్వీకరణ, తుది జాబితా ప్రచురణ ప్రక్రియపై వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, లోపాలు లేకుండా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మున్సిపాలిటీల వారీగా ఇప్పటివరకు ముసాయిదా ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలను సమీక్షించి, వాటిని నిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని తెలిపారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు తదితర వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే ఈ నెల 9వ తేదీ వరకు సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు లేదా జిల్లా అధికారులకు ఫిర్యాదులు అందజేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. అందిన ఫిర్యాదులను వార్డు అధికారులు, బీఎల్ఓలు, ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 10వ తేదీన మున్సిపాలిటీల పోలింగ్ స్టేషన్ల వారీగా తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు, సమగ్ర ఓటరు జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటరు జాబితా, మ్యాపింగ్, వలస ఓటర్లు, చిరునామాలు తదితర అంశాలపై తమ అభ్యంతరాలు, సందేహాలను వ్యక్తం చేయగా అధికారులు వాటిని నివృత్తి చేశారు. ఫిర్యాదులకు సంబంధించి పూరించాల్సిన వివిధ ఎన్నికల ఫారములపై వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట ఆరోగ్య పాఠశాల

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**




**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 6, (ప్రజా జ్యోతి):** విద్యార్థుల శారీరక, మానసిక వికాసమే ప్రధాన లక్ష్యంగా జి ల్లాలో 'ఆరోగ్య పాఠశాల' కార్య క్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఆరోగ్య పాఠశాల, రోడ్డు భద్రత కార్యక్రమాలపై సంబం ధిత అధికారులతో నిర్వహిం చిన సమీక్ష సమావేశంలో ఆ యన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా తెలంగాణ సంక్షేమ గు రుకుల విద్యాలయాల సంస్థ లలో ప్రవేశ పరీక్షలకు సంబం ధించిన పోస్టర్ లు, ఫ్లెక్సీలను కలెక్టర్ ఆవిష్కరించారు. అనం తరం కలెక్టర్ మాట్లాడుతూ పా ఠశాల స్థాయి నుంచే విద్యార్థు లకు ఆరోగ్యం, పరిశుభ్రత, సా మాజిక బాధ్యతలపై అవగా హన కల్పించడమే 'ఆరోగ్య పా ఠశాల' కార్యక్రమం ముఖ్య ఉ ద్దేశమన్నారు. కేవలం విద్యకే పరిమితం కాకుండా, విద్యార్థు లు సంపూర్ణ ఆరోగ్యంతో, మం చి అలవాట్లతో ఎదిగేలా ఉపా ధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపా లని సూచించారు. ఆరోగ్య పా ఠశాల కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత పరిశు భ్రత, పోషకాహా రం, మానసిక ఆరోగ్యం, మాద కద్రవ్యాల నివారణ, వ్యాధుల నివారణ, వ్యక్తిత్వ వికాసం వం టి అంశాలపై వారపు కార్యచర ణ రూపొందించి, రోజుకో అం శం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపా రు. దీని ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొంది తుం దని పేర్కొన్నారు.అలాగే రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థు లు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరూ త ప్పనిసరిగా రోడ్డు భద్రత నియ మాలు పాటించాలని అన్నా రు. విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉం డడం ద్వారా ప్రమాద రహిత జిల్లాగా ఆదిలాబాద్‌ను తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని పిలుపు నిచ్చారు.అంతకుముందు ప లువురు విద్యార్థులు ఆరోగ్య పాఠశాల, రోడ్డు భద్రత అంశా లపై ఉపన్యాసాలు, నాటికలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. అ నంతరం స్టూడెంట్ ఛాంపియ న్ లకు కలెక్టర్ ప్రశంసా పత్రా లు, టీ షర్టులు అందజేశారు. అలాగే ఇటీవల కరీంనగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి 'చెకుముకి సైన్స్ సంబరాలు' కార్యక్రమం లో ప్రతిభ చూపిన జడ్పీ హెచ్ ఎస్ పిప్పర్ వాడ విద్యార్థులకు కలెక్టర్ ప్రశంస పత్రాలు అంద జేసి అభినందించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అ దనపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా ర వాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఆరోగ్య పాఠశాల కోఆర్డినేటర్లు అజయ్, తిరుపతి, ప్రధానోపా ధ్యాయులు, విద్యార్థులు, రవా ణా, విద్యా శాఖల అధికారు లు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి పల్లకి ఊరేగింపు

**బోథ్, జనవరి 6 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలో మంగళవారం అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యస్వామి వార్షికోత్సవ సందర్భంగా స్వామిని పల్లకిలో ఊరేగించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజన కీర్తనలతో సుబ్రహ్మణ్య స్వామిని కీర్తిస్తూ పురవీధుల గుండా తమ భక్తిని చాటుకుంటూ ఊరేగించారు. అనంతరం మార్కండేయ ఆలయ ఆవరణలో భక్తులకు అన్నప్రసాదాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# ఓటర్ల జాబితా రూపకల్పనలో పూర్తి పారదర్శకత పాటించాలి

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 6, (ప్రజా జ్యోతి):** రాబోయే మున్సిపల్ ఎన్నికల ను దృష్టిలో ఉంచుకొని ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిష్ప క్షపాతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికా రులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్ సమావేశ మం దిరంలో మున్సిపల్ ఎన్నికలు, ఓటర్ల జాబితా సవరణ, అ భ్యంతరాల పరిష్కారం పై వివి ధ రాజకీయ పార్టీల ప్రతినిధు లు, అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎ న్నికల నిర్వహణలో ఓటర్ల జా బితా కీలక పాత్ర పోషిస్తుంద న్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతో పా టు, డూప్లికేట్ ఓట్లు, మరణిం చిన వారి పేర్లను నిబంధనల ప్రకారం తొలగించాలని అధి కారులకు సూచించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్ల కు తావులేకుండా జాగ్రత్తలు తీ సుకోవాలని స్పష్టం చేశారు. ఓ టర్ల జాబితాపై రాజకీయ పార్టీ ల ప్రతినిధులు, ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను క్షణం గా పరిశీలించి, నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలని ఆదే శించారు. జాబిత సవరణలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. స మావేశంలో లేవనెత్తిన పలు సందేహాలకు కలెక్టర్ సమాధా నాలు ఇస్తూ, వారి సూచనల ను పరిగణనలోకి తీసుకుంటా మని అన్నారు. వార్డుల వారీగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటర్ల జాబిత ప్రదర్శన తదిత ర అంశాలపై మున్సిపల్ అధి కారులకు, సిబ్బందికి దిశా నిర్దే శం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్ట ర్ రాజేశ్వర్, శిక్షణ కలెక్టర్ సలో ని చబ్రా, మున్సిపల్ కమిషనర్ రాజు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖ ల అధికారులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు కు పనులు వేగవంతం

**సారంగాపూర్, జనవరి 06,ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలో చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. రెండు సంవత్సరాల కల నిరవేరబోతుందని హిందు వాహిని సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు చొరవ చూపాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కూనేరు భూమన్న దృష్టికి హిందు వాహిని కమిటీ,దిశా ఫౌండేషన్, వివిధ యూత్ సభ్యులు తీసుకెళ్లారు.సర్పంచ్ ప్రమాణ స్వీకారం రోజున కూనేరు భూమన్న కచ్చితంగా అందరి సహకారంతో ముందుకు వెళ్దామని అన్నారు. గ్రామ సీనియర్ నాయకులని యూత్ సభ్యులను కలుపుకొని ప్రముఖ వ్యాపారవేత్త అల్లోల మురళీధర్ రెడ్డి కి విషయం తెలిపారు. వెంటనే స్పందించి అడెల్లి మహా పోచమ్మ స్వాగత తోరణం వద్ద విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేశారు. చత్రపతి శివాజీ విగ్రహ గద్దెకు, విగ్రహానికి దాతగా అల్లోల మురళీధర్ రెడ్డి నిలిచారు. చొరవ చూపించిన యువ నాయకుడు కూనేరు భూమన్న కు సారంగాపూర్ గ్రామ హిందూ వాహిని,యూత్ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.



# సిబ్బందికి క్రమశిక్షణ, విధుల పట్ల అంకితభావం తప్పనిసరి: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

- టీజీఎస్పి నుండి ఏఆర్ కు 11 మంది కానిస్టేబుళ్ళు కన్వర్షన్
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన సిబ్బంది
- 2వ బెటాలియన్ నుండి ఏడు గురు, 3వ బెటాలియన్ నుండి ఒక్కరు, 15వ బెటాలియన్ నుండి ముగ్గురు



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 6, (ప్రజా జ్యోతి) :**2012 బి 13 బ్యాచ్‌కు చెందిన 2వ, 3వ, 15 వ బెటాలియన్స్ తెలంగాణ స్పెషల్ పోలీస్ (టీ జీఎస్పి) కానిస్టేబుల్స్ ఆదిలా బాద్ జిల్లాకు ఏఆర్ (ఆర్మ్ రి జర్వ్) కు కన్వర్షన్ పై నియా మకం పొందిన సందర్భంగా, వారు జిల్లా అఖిల్ మహాజన్ ఐపిఎస్ ను మర్యాద పూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సా యుధ పోలీస్ విభాగంలో క్రమ శిక్షణ, విధుల పట్ల నిబద్ధత, అంకి తాభావం అత్యంత ము ఖ్యమని తెలిపారు. నూతనం గా ఏ ఆర్ విభాగంలోకి వచ్చిన కానిస్టేబుల్స్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారులు సూచించినటువంటి అవధుల ను తూచా తప్పకుండా పాటి స్తూ, సమాజంలో పోలీసుల కీ ర్తి ప్రతిష్టలు పెంచే విధంగా వి ధుల నిర్వహణ చేపట్టాలని తె లిపారు. చట్ట పరిరక్షణ, శాంతి భద్రతల పరిరక్షణలో నిష్పక్ష పాతంగా, సమర్థవంతంగా వి ధుల నిర్వహణ జరగాలని సూ చించారు. అలాగే, జిల్లాలో అ త్యవసర పరిస్థితుల్లో, విఐపి సందర్శన సమయంలో బందో బస్తు విధులు, ప్రత్యేక ఆపరేష న్ లు, ప్రజా భద్రతకు సంబం ధించిన విధుల్లో పూర్తి నైపు ణ్యం, సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ డి వెంకటి, సీసీ కొండరాజు సిబ్బంది పాల్గొ న్నారు.

# ఒరిజినల్ ఐడి సరిచూసుకొని జిరాక్స్ కాపీ తీసుకొని లాడ్జిల ను అద్దెకు ఇవ్వాలి

- పోలీసు ముందస్తు అనుమతి లేనిది, మల్టీ లెవెల్ మార్కెటిం గ్ సమావేశాలకు లాడ్జిలను ఇవ్వరాదు
- లాడ్జిలో ప్రతి ఫ్లోర్ లో ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు, సీసీటీవీ మెరాలను ఏర్పాటు చేయాలి
- పట్టణంలోని లాడ్జిల యాజ మాన్యాలు నిర్వాహకులచే సమావేశం
- ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 6, ( ప్రజా జ్యోతి):** లాడ్జి లకు వచ్చే వ్యక్తుల ఒరి జినల్ ఐడి కార్డ్ సరిచూసుకొని జిరాక్స్ కాపీని తమ వద్ద ఉం చుకొని, రిజిస్టర్ల లో లాడ్జికు వ చ్చిన ప్రతి ఒక్కరి వివరాలను నమోదు చేసి రూము లను కే టాయించాలని ఆదిలాబాద్ డీఎస్పీ యల్ జీవన్ రెడ్డి తెలి పారు. మంగళ వారం స్థానిక ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ లా డ్జి యజమానులు, లాడ్జిల ప్ర తి ఒక్క ఫ్లోర్ నందు సిసిటీవీ మెరాలను లాడ్జి ఎంట్రీ, ఎగ్జి ట్ పాయింట్లను కవర్ చేసేలా సిసి టీవీ మెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీసు ముందస్తు అనుమతులు లే కుండా మల్టీ లెవెల్ మార్కెటిం గ్ చేసే వారికి హోటల్స్ ను అద్దెకు ఇవ్వకూడదని తెలిపా రు. వారిద్వారా ఎలాంటి మో సాలు జరిగితే బాధ్యత వహిం చవలసి వస్తుందని తెలిపారు. మైనర్ అమ్మాయిని మేజర్ అ బ్బాయి లాడ్జిల వద్ద తీసుకువ చ్చి నట్లయితే వెంటనే పోలీసు లకు సమాచారం అందజేయా లని తెలిపారు. ఏ లాడ్జి లో అ యిన వ్యభిచారం, గేమింగ్, మట్కా, అసాంఘిక కార్యకలా పాలు జరిగినట్లయితే ఓనర్లపై నిర్వాహకులపై చర్యలు తప్ప వని హెచ్చరించారు.

## ప్రైవేటు ట్రావెల్స్ బస్సులలో గూడ్స్ సరుకులను రవాణా చేయవద్దు



ప్రతి ప్రైవేటు బస్సులో సీసీటీ వీ మెరాలను ఏర్పాటు చే యాలి రోడ్డు భద్రత నియమాలను పా టిస్తూ వాహనాలను నడపాలి డ్రైవర్లు మద్యం సేవించి వాహ నాలు నడపకుండా ఓనర్లు బా ధ్యత వహించాలి ప్రైవేట్ ట్రావెల్స్ ఓనర్స్‌తో సమావేశం ఏర్పాటు ప్రైవేటు బస్సు ట్రావెల్స్ యజ మానులచే ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆది లాబాద్ డిఎస్పి ఎల్‌జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏ ర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డి ఎ స్పి మాట్లాడుతూ వాహన ప్ర మాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమా లు పాటిస్తూ, వాహనాలు నడి పే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. వాహనాలను ఇచ్చే ముందు డ్రైవర్ కు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించి ఇవ్వా లని తెలిపారు. అనుమానా స్పద ప్రయాణికులు గంజాయి, నిషేధిత పదార్థాలు రవాణా చే యకుండా ఓనర్లు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్యా సింజర్ వాహనాల పైభాగంలో అధిక మొత్తంలో గూడ్స్ ను నింపి, వాహన ప్రమాదాలు జ రిగేలా చేసే వారి పట్ల చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎ లాంటి అనుమానస్పద వ్యక్తు ల సమాచారమున్న వెంటనే పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప ట్టణ సీఐలు బి సునీల్ కు మా ర్, కే నాగరాజు, కర్ర స్వామి, కే ఫణి ధర్, రిజర్ ఇన్స్పెక్టర్ టి మురళి పాల్గొన్నారు.

# భైంసా ఏరియా ఆసుపత్రిలో పరికరాలు ఉన్నా నిరుపయోగం



అసెంబ్లీలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 6, (ప్రజా జ్యోతి):** పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్య మని భైంసా ఏరియా ఆసుప త్రిలో అత్యాధునిక పరికరాలు న్నా ఇప్పటివరకు వాటిని ఇ న్స్టాలేషన్ చేయకపోవడం తో సేవలు అంద లేక పోతు న్నాయని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. సోమవారం ఆయన అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారు. ముధోల్ నియోజకవర్గానికి పెద్ద ఆసుపత్రి భైంసా ఏరియా ఆసుపత్రి అని, రెండు వెంటి లే టర్లు ఇచ్చినప్పటికీ ఇప్పటికీ ఇన్స్టాలేషన్ చేయడం లేద న్నారు. అదేవిధంగా 5 బేబీ కేర్ వార్మర్ మిషన్ లు ఉన్నప్పటి కీ వాటిని ఉపయోగంలోకి తే నందున పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి లక్షలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింద న్నారు. మొబైల్ ఎక్సరే మిషన్ ఉన్నప్పటికీ ఇప్పటికీ ఉప యోగంలోకి రాలేదంటే అధి కార యంత్రాంగ నిర్లక్ష్యం అర్థం పడుతుందన్నారు. బ్లడ్ బ్యాం కులో అన్ని పరికరాలు ఉన్న ప్పటికీ ఉద్యోగుల భర్తీ లేకపో వడంతో ఉపయోగంలోకి రావ దం లేదన్నారు. నాలుగు సం వత్సరాల క్రితం అప్పటి ప్రభు త్వం ముధోల్ లో 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పను లు ప్రారంభించినప్పటికీ ఇప్ప టికి పనులు పూర్తి కాలేదని, త క్షణం పనులు పూర్తి చేసి ప్రజ లకు అందుబాటులోకి తేవాల న్నారు.బాసర లో 30 పడకల ఆసుపత్రి మంజూరు చేసినం దుకు ముఖ్యమంత్రి రేవంత్ రె డ్డికి ధన్యవాదాలు తెలిపారు. కుబీర్ మండలంలో 20 వేల మంది గిరిజనులు ఉన్నారని, అక్కడ ఉన్న పి. హెచ్. సి. ని 30 పడకల ఆసుపత్రి గా మా ర్చాలని కోరారు. 2007లో గో దావరి పుష్కరాలు వస్తున్నా యని, మాస్టర్ ప్లాన్ అమలు చేస్తామని పలుమార్లు ప్రకటిం చినప్పటికీ బాసర మాస్టర్ ప్లా న్ పనులు అమలు కావడం లేదని, కోట్లాదిమంది భక్తులు వస్తారని, బాసరఆలయ పున రనిర్మాణపనులు చేపట్టాలని కోరారు. ఇందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ సాఅబ్రత్రి నుకూలంగా స్పందించారు.

# పదవ తరగతి విద్యార్థులకు స్టడీ చేర్ల పంపిణీ

**ఖానాపూర్ జనవరి6( ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్ హై స్కూల్ పదవ తరగతి విద్యార్థులకు స్టడీ చేర్లను బక్కి కృష్ణ కుమార్తె శ్రీ దక్ష జన్మదినం సందర్భంగా పంపిణీ చేశారు పుట్టినరోజును పురస్కరించుకొని విద్యార్థులకు స్టడీ చేయడం అందించడం పట్ల సుజాపూర్ సర్పంచ్ బక్కి శెట్టి వెంకట రాములు అభినందించారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పిఆర్‌టియు మండలాధ్యక్షులు దురుశెట్టి శ్రీనివాస్, సెక్రటరీ మల్లేష్, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ జంగిలి శంకర్, మాజీ ఉప సర్పంచ్ హరీష్, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బక్కి కృష్ణను అందరూ అభినందించడం జరిగింది పదవ తరగతి విద్యార్థులు మంచి మార్కులతో అందరు ఉత్తీర్ణత సాధించి గ్రామానికి పేరు తేవాలని పలువురు కోరారు



# నిర్మల్ ఉత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం

- చరిత్ర సాంస్కృతిక వారసత్వం ఉట్టిపడేలా ఉత్సవాలు
- అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్



**నిర్మల్, జనవరి 06 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు నిర్మల్ ఉత్సవాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను తక్షణమే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో నిర్మల్ ఉత్సవాల నిర్వహణపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 19 నుంచి 23 వరకు నిర్మల్ ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గత సంవత్సరం నిర్మల్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా మంచి గుర్తింపు పొందామని గుర్తు చేశారు. నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని ఉత్సవాల వేదిక ద్వారా ప్రజలకు పరిచయం చేయగలిగామని అన్నారు. ఈ సంవత్సరం మరింత ఉత్సాహంతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్మల్ ఉత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమాల నిర్వహణకు ఎన్టీఆర్ మినీ స్టేడియాన్ని సిద్ధం చేయాలని, సుందరీకరణ పనులు చేపట్టి మరుగుదొడ్లు, లైటింగ్ సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అలాగే వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని తెలిపారు. జిల్లాలోని పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని, నిర్మల్ ఉత్సవాల విజయవంతానికి విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఈఓ భోజన్న, డీవైఎస్‌వో శ్రీకాంత్ రెడ్డి, ఆర్అండ్‌బీ ఈఈ నర్సయ్య, డీపీఆర్వో విష్ణువర్ధన్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఈడీఎం నదీమ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారి భద్రత నియమాలను పాటించాలి

**బోథ్, జనవరి 6 (ప్రజా జ్యోతి):** సోనాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రహదారి భద్రత ఉత్సవాలలో భాగంగా ఆర్టిఏ అధికారులు బోథ్ సిఐ .డి. గురు స్వామి ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రహదారి భద్రతా నియమాలను పాటించాలని పేర్కొన్నారు. అలాగే రోడ్డు సంకేతాలను గూర్చి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా ప్రయాణం చేసే సమయంలో హెల్మెట్ ను తప్పక ధరించాలని చెప్పారు. మత్తుకు దూరంగా ఉండాలని, ఎట్టి పరిస్థితులలో మత్తు సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు. అజాగ్రత్త చాలా అపాయమని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో ఎం వి ఐ లు, అల్లే శ్రీనివాస్, జి ప్రదీప్ కుమార్ గౌడ్, ఎం ఈ ఓ, మహమ్మద్ హుస్సేన్, ఏ మ్ వి ఐ, మోతే శ్వేత, బి యశోద, హెచ్‌ఎం, దేశ్ముఖ్ సచిన్, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతాల్లో రహదారి పనుల అనుమతుల పై ప్రత్యేక దృష్టి



జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 6, (ప్రజా జ్యోతి):** జిల్లాలో అటవీ ప్రాంతాల మీ దుగా ప్రతిపాదించిన రహదారి నిర్మాణ పనులకు సంబంధించి అటవీ శాఖ అనుమతులు, పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికా రులను ఆదేశించారు. మంగ ళవారం సాయంత్రం కలెక్టరేట్ లో జిల్లా అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్‌తో కలిసి సంబంధిత శాఖల అధి కారులతో కలెక్టర్ సమీక్ష సఅబశ్రీశ్రీ మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ (డీపీఆర్ఈ) పరిధిలోని 11 కీలక రహదారి పనులపై విస్తృతంగా చర్చిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ సంరక్షణ చట్టాల నిబంధనలను కచ్చితం గా పాటిస్తూ అభివృద్ధి పనులు కొనసాగించాలని సూచించా రు. తిరస్కరణకు గురైనవి, పెం డింగ్‌లో ఉన్న రహదారి పనుల దరఖాస్తులపై ఇంజనీరింగ్ అధి కారులు వెంటనే క్షత్రస్థాయి పరిశీలన చేపట్టి, అటవీ శాఖ అధికారుల సమన్వయంతో పూర్తి స్థాయి నివేదికలు సమ ర్పించాలని ఆదేశించారు. ప్రజ లకు మెరుగైన రవాణా సౌక ర్యాలు కల్పించే లక్ష్యంతో అ నుమతుల ప్రక్రియను వేగవం తం చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, అటవీ డివిజన ల్ అధికారి చిన్న విశ్వనాథ్ బు సా రెడ్డి, అటవీ క్షత్ర అధికారు లు గులాబ్ సింగ్, పుండలీక్, సంతోష్, అటవీ, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# విద్యుత్ వినియోగదారుల అవగాహన కోసం ప్రజాబాట

**ఖానాపూర్ జనవరి 6 (ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ కడెం మండలాలకు చెందిన విద్యుత్ శాఖ ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ కడం మండలంలోని లింగాపూర్లో నిర్వహించారు ప్రభుత్వం వినియోదారులకు,రైతులకు అవగాహన కల్పించేందుకే ప్రజాబాట కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ అధికారి రామ్సింగ్ ఒక ప్రకటనలో విద్యుత్ సమస్యలుఉంటే సిబ్బందికి సమాచారం తెలిపి నివృత్తి చేసుకోవాలన్నారు విద్యుత్ సిబ్బందికి తెలియకుండా ఎలాంటి సొంత నిర్ణయాలు తీసుకోకూడదు, విద్యుత్ సున్నితమైన సమస్యని దీనివల్ల ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఇంట్లో నాణ్యమైన వైరింగ్ తో పాటు ప్రతి ఇంట్లో ఎస్సీబీ ఎర్తింగు ఉండాలని, తెలిసిన ఎలక్ట్రిషన్తో వైరింగ్ చెక్ చేయించుకోవాలని ఎలాంటి చిన్న లీకేజీలు ఉన్న విద్యుత్తు ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందా తెలిపారు గృహజ్యోతి పథకాన్ని ప్రజలు వాడుకోవాలన్నారు తెల్ల కార్డు మ ఆధార్ కార్డు కలిగి గృహజ్యోతి రాణి వినియోగదారులు ఎవరైనా ఉంటే ఎంపీడీవో కార్యాలయం ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు ప్రభుత్వం ప్రజా బాట లో వారానికి మూడు రోజులు మంగళవారము, గురు, శనివారలు ఆ గ్రామాల్లో కల్పించే అవగాహన సదస్సులో పాల్గొని ఇలాంటి సమస్యలను కూడా చేసుకోవాలని ఎ ఇ రామ్ సింగ్ కోరారు.

# మత్తుకు అలవాటు పడి విద్యార్థుల జీవితాలు పాడు చేసుకోరాదు

ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్

**ఖానాపూర్ జనవరి 6( ప్రజా జ్యోతి) :** మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలకు అలవాటు పడి ముక్కు పచ్చలారని విద్యార్థులు జీవితాలనుపాడు చేసుకోవద్దని ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ అన్నారు మండలంలోని బీర్ నంది గ్రామంలో గల జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో నార్కోటెక్ డ్రగ్స్ నిర్మూలనకై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా మాదకద్రవ్యాల నిరోధంపై ం+ూచీదీ ట్రైనర్,మోటివేషనల్ స్పీకర్ అల్పట్ల రాజశేఖర్ పాఠశాలలో ఈ సందర్భంగా మాట్లాడుతు దేశ భవిత పూర్తిగా యువతపైనే ఆధారపడి ఉందని అటువంటి యువత పాఠశాల స్థాయిలోని ఎనిమిదో తరగతి నుంచే చెడు వ్యసనాలకు మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతూ వారి జీవితాన్ని కలలను చీకటిలోకి నెట్టుకుంటున్నారన్నారు అటువంటి యువత చెడు దారిన వెళ్తే ఏం జరుగుతుందో కళ్ళకు కట్టినట్టు శేఖర్ వివరించారు విద్యార్థులు మొబైల్‌కి మొబైల్ గేమ్స్ కి దూరంగా ఉండాలని విద్యార్థులు మొబైల్ వాడడం వల్ల జరిగే అనర్థాలను, సైబర్ నేరాలను విద్యార్థులకు ఎస్సై రాహుల్ దయక్వాడ్ వివరించారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమాకాంత్ ఎంపీ వో రత్నాకర్ రావు బీర్ నంది సర్పంచ్ జక్కుల నవీన్ యాదవ్ రంగపేట సర్పంచ్ పెట్టం రాధా శేఖర్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మ వరప్రసాద్ ఉపాధ్యాయులు సిబ్బంది యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



# లాటరీల పేరుతో మోసం చేస్తే లాకప్‌లోకే

- బోథ్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు, అదుపులో నిందితుడు.
- ప్రజలను మోసం చేసేవారిపట్ల, లాటరీల పేరుతో లూటీ చేసే వారిపట్ల కఠిన చర్యలు
- ఒక టిక్కెట్టు 2000 చొప్పున మోసం చేసే ప్రయత్నం.
- లాటరీలో ఒక ప్లాటు బహుమతులు అని ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేసిన నిందితుడు.
- మోసానికి వినియోగించాలనుకున్న 13 లాటరీ టిక్కెట్స్ బుక్స్ స్వాధీనం
- వ్యాపారస్తులు లక్కీ లాటరీల పేరుతో మోసం చేస్తే చర్యలు తప్పవు
- ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి.



బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సొనల గ్రామానికి చెందిన తుమ్మ మహిపాల్ అనే వ్యక్తి తన సొంత ప్లాట్ పై ఎక్కువ డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని లాటరీ పేరుతో అమాయకులను మోసం చేసే ప్రయత్నం చేయడంతో బోథ్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి,నిందితున్ని అదుపులో కి తీసుకోవడం జరిగిందని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. నిందితుడు టికెట్ 2000 చొప్పున ప్రజలకు విక్రయించాలనుకుని మోసం చేసే ప్రయత్నం చేయడం జరిగిందని తెలిపారు. ఇతని వద్దనుండి 13 లాటరీ బుక్స్ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రజలను మోసం చేసే వారి పట్ల, లాటరీలు చేస్తూ లూటీ చేసే వారి పట్ల చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యాపారస్తులు లక్కీ లాటరీల పేరుతో లక్కీ డ్రా ల పేరుతో ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తే వారిపై చర్యలు తప్పవని అన్నారు. ప్రజలు లక్కీ లాటరీల పేరుతో ఉన్న వ్యాపారస్తుల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

- పిల్లలు చదువులో రాణించాలి
- ఒక్క ఫోన్ కాల్ తో ఎమ్మెల్యే మీ దగ్గరకే వస్తాడు
- ప్రతీ పేద కుటుంబానికి ఇల్లు అందజేసే బాధ్యత నాది
- విద్యాభివృద్ధి కొరకు ఎల్లప్పుడూ పాటు పడుతా
- బోథ్, శాసనసభ్యులు అనిల్ జాదవ్



**బోథ్, జనవరి 6 (ప్రజా జ్యోతి):** నెరడిగొండ మండలంలోని నారాయణ్ పూర్ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ. 10 లక్షలతో మంజూరు అయిన ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యార్థులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. పిల్లల భవిష్యత్తు నిర్మాణానికి విద్య అవసరమని, విద్యాభివృద్ధి కొరకు ఎల్లప్పుడూ పాటు పడతానని అన్నారు.అడగకపోయిన గ్రామానికి 1 కోటి 50 లక్షలతో బీటీ రోడ్డు మంజూరు చేయించాం, 40 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించామని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వేల సంఖ్యలో గురుకులాలు ఏర్పాటు చేసి గిరిజన విద్యార్థులకు కేసీఆర్ నాణ్యమైన ఉచిత విద్యను అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోర లక్ష్మ ఉష, ఉప సర్పంచ్ జాదవ్ అనూష బాయి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, నానక్ సింగ్, జాదవ్ గణేష్, నాయకులు అనిల్ యాదవ్, ఎంపిడిఓ, పచు సింగ్, గులాబ్, రాజు, నజీర్, పవన్, అశోక్, రాం, మరియు మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు రమేష్, కృష్ణ, జీవన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# గుడుంబా తయారు దారునికి, బెల్లం వ్యాపారికి రూ 65 వేలు జరిమాన



**నేరడిగొండ, జనవరి 6,( ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండలానికి చెంది న ముక్క శ్రీనివాస్ అనే బెల్లం వ్యాపారి పలుమార్లు గు డుం బా తయారీ కి ఉపయోగించే బెల్లం, పటిక అమ్ముతూ పట్టు బడితే నేరడిగొండ తహసీల్దార్ దగ్గర బైండోవర్ చేశారు. మళ్ళీ బెల్లం, పటిక అమ్ముతూ పట్టు బడ్డాడు. బైండోవర్ ఉల్లంగిచి నందుకు ముక్క శ్రీనివాస్ వ్యా పారి కి మంగళ వారం చాలన్ రూపంలో రూ 50,000/- లను కట్టించినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. నేరడిగొండ మం డలానికి చెందిన బోరిగాం గ్రా మానికి చెందిన రాథోడ్ ఉత్తం గుడుంబా అమ్ముతూ పట్టు బడుతే రూ. 15,000/-లు జరిమానా విధించారు. సదరు వ్యక్తులతో చాలన్ రూపం(50,000-15,000 ) 65,0 00 రూపాయలు కట్టించినట్లు ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫికర్ అహ్మద్ తెలిపారు. ఎవరైనా బెల్లంగానీ, గుడుంబా గానీ, అమ్మినా, కలిగి ఉన్నా కఠిన చర్యలు తీసుకుంటామని ఎ క్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫికర్ అ హ్మద్ తెలిపారు.

# ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య.



**నార్నూర్ జనవరి 6, ( ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలోని ఝోర్గావ్ గ్రామా నికి చెందిన బట్వాడే నందు (56) మంగళవారం గ్రామ శివా రులోని వ్యవసాయ పొలంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహ త్య చేసుకున్నాడు. ఎస్ ఐ అఖిక్ తెలిపిన వివరాల ప్రకా రం బట్వాడే నందు గత ఆది వారం నుంచి మానసిక పరిస్థి తి సరిగా లేదని తెలిపారు. ఇంట్లో అదోలా ఉన్నారని, ఉ దయం వ్యవసాయ పొలానికి వెళ్లి వస్తానని కుటుంబ సభ్యు లకు చెప్పి వెళ్లిపోయాడని పే ర్కొన్నారు. పొలంలో ఉన్న చె ట్టుకు ఉరి వేసుకొని ఆత్మహ త్య చేసుకున్నాడని తెలిపారు. మృత్యుని భార్య జగిలి బాయి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు ఆయన తెలిపారు.

# శబరిమలై కి బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**ఖానాపూర్ జనవరి6( ప్రజా జ్యోతి):** కలియుగ ఆరాధ్య దైవం హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి దీక్షపరులు ఖానాపూర్ పట్టణానికి చెందిన కీసర రామచందర్ గురుస్వామి సన్నిధానంలోని అయ్యప్ప స్వాములు మంగళవారం స్థానిక అయ్యప్ప దేవాలయంలో ఇరుముడి వేసుకొని శబరిమలైకి బయలుదేరి వెళ్లారు మండలం పాటు దీక్షలు పొందిన అయ్యప్ప స్వాములు ఒక్కొక్క బృందంగా ఒక సన్నిధానం ఒక గురుస్వాముల ద్వారా భక్తశ్రద్ధలతో ఇరుముడి కట్టుకొని బయలుదేరుతున్నారు ఇందులో అయ్యప్ప స్వాములు భాను ప్రసాద్ అజయ్ స్థిర గణేష్ సాయి హర్ష ముఖేష్ రామ్ చరణ్ రవితేజ నాతోపాటు భక్తులతో చింతపండు రవి శ్రీను బంగళపల్లి భీమేశ్వర్ మేడం రాములు సైతం బయలుదేరారు

# పెంబి మండల నూతన సర్పంచులు పార్టీ అధ్యక్షునికి సన్మానం



**ఖానాపూర్( పెంబి) జనవరి 6 (ప్రజా జ్యోతి):** పెంబి గిరిజన మండలంలోని ఆయా గ్రామాల్లో గెలుపొందిన నూతన సర్పంచుల ఫోరం అధికార కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు స్వప్నిల్ రెడ్డిని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పెంబి సర్పంచ్ మల్లేపల్లి సత్యనారాయణ స్వామి టేకం భీమ్రావు జాదవ్ సుధాకర్ జాదవ్ గణేష్ బానావత్ నందియా నాయక్ పలువురు పాల్గొన్నారు

# 29వ సాయిబాబాఆలయ వార్షికోత్సవానికి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ కు ఆహ్వానం మహా అన్నదానానికి విరాళం

**ఖానాపూర్ జనవరి 6(ప్రజా జ్యోతి)** ఖానాపూర్ పట్టణం లో శ్రీ వీరాంజనేయ శివ సాయి సమాజ్ ఉ జంగల్ హనుమాన్ 29వ వార్షికోత్సవ జాతర సందర్భంగా ఈ మహోత్సవానికిఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ని ఆలయ కమిటీ తరఫున ఆహ్వానించారు ఈ సందర్భంగా నిర్వహించనున్న మహా అన్నదాన కార్యక్రమానికి బియ్యం విరాళంగా అందించేందుకు ఎమ్మెల్యే ఆలయ కమిటీ తరఫున శాలు సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొక్కుల ప్రదీప్ మాజీ మున్సిపల్ చైర్మన్లు అంకం రాజేందర్ రాజుల సత్యం ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం కావలి సంతోష్ శెట్టి శ్యామ్ రావు బీసీ రాజన్న శ్రీపాద శేషాద్రి తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు దొనికేని దయానంద్ నిమ్మల రమేష్ గిరిజన నాయకులు బాణావతి గోవిందు ఆలయ కమిటీ సభ్యులు జువ్వి దేవేందర్ ఎస్ భీమయ్య ఆలయ అర్చకులు శశిధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు



# దీపమే ఆదివాసీలకు ఆరాధ్య దైవం



**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 6, (ప్రజా జ్యోతి):** పుష్యమాసం వచ్చిందంటె చా లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని ఆదివాసీ గ్రామాలు డోలు డప్పు వాయిద్యాలతో సందడి వాతావరణంతో నిండి పోతా యి. ఆదివాసీలు నియమ నిష్ట లతో ప్రత్యేక పూజలు చేస్తూ తమ దైవాలను కొలు స్తుంటా రు. ఆది వాసీలకు ప్రకృతితో విడదీయరాని బంధం. వారి అ లవాట్లు, ఆచారాలు ప్రకృతి తోనే ముడిపడి ఉంటాయి. కొం డా కోనల్లో జీవనం. అదవే జీ వనాధారం. వారి వేష ధారణ, పూజలు, పండుగలు, జాతర లు ఇలా ప్రతి అంశంలో నూ వీ రిశైలి భిన్నంగా ఉంటుంది. ప్ర తినెలా ఒక్కో మాసంలో ఒక్కో పూజా కార్యక్రమం ఉంటుంది. వారికి అనుగుణంగా ప్రత్యేక నియమ నిబంధనలు. ఆదివా సీలు వారి తెగల రూపంలో జీవిస్తున్న గోండుల ప్రత్యేక త లుఅన్నీ ఇన్నీకావు. వారి సం స్కృతి, సంప్రదాయాలు ఆశ్చ ర్యం కలిగించేవే. ముఖ్యంగా పుష్య మాసంలో ఆదివాసీలు భక్తి శ్రద్ధలతో తమ ఆరాధ్య దై వ మైన జంగుబాయిని ప్రత్యే కంగా కాలినడకన వెల్తూ కు టుంబ సమేతంగా గ్రామస్తు లంతా కలిసి ఎడ్ల బండ్లపై వె ళ్ళి దర్శించు కుంటారు. భారత దేశంలోని ఆదివాసీలకు ఆది దైవం జంగుబాయి. జంగు బా యి జాతర ఎంతో ఆనందంగా, ఆహ్లాదంగా కొనసాగుతోంది. పుష్య మాసంలో నెల రోజుల పాటు ఆదివాసీలు నియమ నిష్టలతో ఉంటు జంగుబాయి ని దర్శించుకునేందుకు పెద్ద ఎ త్తున తరలి వెళ్లి దేవత అనగా నే మనమంతా ఓ ఆకారం అని ఊహిస్తారు. కానీ ఇక్కడ ఆది వాసీల దేవతంటే ఒక వెలుగు అంతే. చీకట్లను పారద్రోలే దీ పాన్ని జంగుబాయి దేవతరూ పంగా వీరు ఆరాధిస్తారు. దట్ట మైన అడవిలో ఓ నది పక్కన ఎత్తైన కొండ మధ్యలోని గుహ లోపల కాంతులు వెదజల్లే దీప మే జంగుబాయి దేవత. ఆ దీపం ఉంచిన స్థలమే జంగూ బాయి మహల్. గుహలోపలికి వెల్లాలంటే కొంచెం కష్టపడి నది లో తమ ఇంటి దైవాలకు పూ జలు చేసి స్నానాలు చేయించి, నలుమూలలు (నాలుగు దిక్కు లు) దండంపెట్టి మొక్కుతారు. తమ ఇంటి దైవాల ప్రతిమల కు స్నానాలు ఆచరించి పూజ లు చేస్తా రు. డోలు వాయిద్యా ల నడుమ పూజలు చేసి పున కాలు, విన్యాసాలతో బయలు దేరు తారు. టొప్లకాస నుండి రావుడ్ పేన్ ను దర్శించుకు టారు. అక్కడ తమ నైవేద్యాల ను దైవాల ప్రతి మల గుళ్లలో పెట్టి మొక్కులు చెల్లించి, అవ్వ ల్ పేన్ ఆలయంలో పూజలు చేస్తారు. అవ్వల్ పేన్ పూజ ద ర్శనం అయ్యాక అక్కడ నుండి జంగుబాయి మహాళ్ వద్దకు చే రుకొని, రాయి తాడ్ పేన్ కు పూజలు చేసి జంగు బాయి గుహపైకి ఎక్కి గుహ లోపల జంగుబాయి దీపాన్ని దర్శించు కుంటారు. ఈ గుహలో ఉన్న దీపమే జంగుబాయి. పూర్వం ఇక్కడికి జంగుబాయి దీపం రూపంలో వచ్చినట్లు ఆదివాసీ లు భావిస్తారు. జంగు బాయి ని దర్శించు కోవడంతోనే ఆది వాసీల కంతా మంచి జరి గింద ని చెబుతున్నారు. ప్రతి యేటా పుష్యమాసంలో జంగు బాయి కి ప్రత్యేక పూజలు చేయడం తో అంతా మంచి జరుగు తుం దని ఆదివాసీల నమ్మకం. జం గుబాయి పూజల అనంతరం అందరు కలిసి తమ తమ కు టుంబాలతో సందడిగా వివిధ రకాల వంటకాలు తయారు చే సి ముందుగా తమ దైవాలకు నైవేద్యం పెట్టి ఆ తరువాత అందరు కలిసి విందు చేస్తారు. స్వచ్ఛమైన నువ్వుల నూనే, ఇ ప్ప నూనెలతో నైవేద్యం పెట్టా క ఆ నూనెలతోనే మహిళలు వంటకాలు గారెలు, బూరెలు అప్పాలు చేస్తారు. ఇవి ఆదివా సీలకు ప్రత్యేకమైనవి. దీపమే ఆదివాసీలకు ఆరాధ్య దైవం. పుష్యమాసంలో నెలవంక కని పించిన రోజు నుండి పుష్య అ మవాస్య వరకు ఆదివాసులు పవిత్ర మాసంగా భావిస్తారు. తమ ఇల్లు, వాకిలి అంత శు భ్రంగా చేసి ఆవుపేడతో అలు కు చల్లి పవిత్రంగా ఉంచుకుం టారు. నెలరోజుల పాటు ఆది వాసీలు తప్ప ఎవరిళ్ళలోను కనీసం మంచినీళ్ళు కూడా తా గరు. నెల రోజుల వరకు పాద రక్షలు ధరించరు. ఇంటి ఆవర ణలో కూడా అవి లేకుండా చూ సు కుంటారు. నిషా పాని మ ద్యానికి దూరంగా ఉంటారు. జంగు బాయిని కొలిచే భక్తులు బయట భోజనాలు చేయరు. హోటల్లో భోజనం, తాగునీరు కూడా ముట్టరు. ఇంటి వంటకే పరిమితం అవుతారు. జంగు బాయి వద్ద కు వచ్చే భక్తులు చాలా మంది కాలినడకనే వ స్తుంటారు. దూర ప్రాంతాల వారు వాహనాల్లో వ స్తుంటా రు. ఈ జంగుబాయి పుణ్యక్షే త్రంలో ముందుగా ఎనిమిది గోత్రాల వారు, కటోడాలు ప్రక టించిన రోజున నియమ నిష్టల తో జంగు బాయి సన్నిధికి వెళ్లి రాత్రిపూట దీపా రాధన కార్య క్రమం నిర్వహించి ప్రత్యేక నైవే ద్యం సమర్పిస్తారు. అప్పటి నుండి వారు అక్కడే ఉంటూ నిత్యం హాజరయ్యే భక్తులకు ముందుండి సంప్రదాయ పూజ లు చేయిస్తారు. భక్తులు నదు చుకుంటూ వచ్చే సమయంలో ఎక్కడైనా ఆగాల్సి వస్తే పూజా సామగ్రి ఉన్న గంపను ఎక్కడ పడితే అక్కడ పెట్టకుండా నేల పై మూడు రాళ్ల ను పేర్చి నీటి తో శుభ్రం చేసి గో మూత్రం చల్లి న తర్వాతే అక్కడ ఉంచుతా రు. తమ తమ గ్రామాల నుండి సైతం వారి వారి కుటుంబ దై వాలను జంగుబాయి సన్నిధి లోకి తీసుకొచ్చి గంగ స్నానం చేయిం చి తమ సాంప్రదాయ బద్దంగా పూజలు నిర్వహిస్తా రు. ఆదివాసీ తెగలలోని గొం డు, కొలాం, ప్రధాన్, తోటి, మ న్నేవార్ ఇతర తెగల వారు వా రి వారి సాంప్రదాయ కట్టుశబా ట్లననుసరించి వారి దైవాలైన జంగుబాయి, భీమ య్యక్, జం గున్ భయ్యా రీ, భీందేవ్, భౌ ర్ పేన్, దొల్లార అవ్వల్ పెన్, కావడా పేన్ ఇలా ఒక్కోక్కరికి ఒక్కో దేవతల పేర్లు రూపంలో కొలుస్తుంటారు. వారి డోలు వాయిద్యాలు, వారి సాం ప్రదాయ విన్యాసాలు, దేవతల వద్ద పూనకాలు, నృ త్యాలు ఇవన్ని అడవికి ఆదివాసీల కి అనుసంధానం గా, అద్దంగా నిలుస్తున్నాయి. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు అన్ని ఇన్ని కావు. చెప్పలేనన్ని వి. ఈ జంగు బాయి పుణ్య క్షే త్రంలో ప్రతిచోట ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు చాలా భిన్నంగా స్పష్టంగా కని పిస్తాయి. ఇంత ఆధునిక యు గం లోను కూడా ఆదివాసీలు తమ పూర్వకాలం నుండి పాటి స్తూ వస్తున్న సంస్కృతి సాంప్ర దాయాలను మరిచిపోకుండా అన్ని విధాలుగా తమ ఆచార వ్యవహారాలను పాటిస్తున్నారు. రైతులు పండించిన వడ్లను ఇంటి వద్దనే రోళ్లలో దంచి సేక రించిన బియ్యాన్ని పూజలో వాడుతారు. నైవేద్యం కోసం నియమాలతో ఉన్న వారే పు రాతన పద్దతులు (గానుగ) తో తీసిన నువ్వుల నూనె వాడు తారు. జంగు బాయి దీపారా ధన కోసం స్వచ్ఛమైన నువ్వుల నూనె, లేకుంటే ఆముదం నూ నె మాత్రమే వాడుతారు. జంగు బాయి వద్దకు వెళ్లేటప్పుడు కూ డా డోలు, సన్నాయి. కాలి కోం, తుడుం వాయిద్యాలు వాయి స్తూ వెళతారు. ఈ వాయి ద్యా ల తోనే జంగు బాయి కొలువైన గుహ లోపలికి వెళ్లి కటోడా దేవారి సమక్షంలో వెళ్లి జంగు బాయిని దర్శించుకుని దీపారా ధన చేసి నైవేద్యంతో ప్రత్యేక పూజలు నర్వహిస్తారు. అక్కడి నుంచి వచ్చాక అవ్వల్ పేన్, రావుడ్ పెన్ వద్ద మేకలు, కోళ్ల ను బలిచ్చి మొక్కులు చెల్లించు కుంటారు. వండిన ప్రతి వంట కాన్ని దైవాలకు నైవేద్యం పెట్టాకే సహపంక్తి భోజనాలు చేస్తారు. వచ్చిన ప్రతి ఒక్కరు ఒకరాత్రి ఇక్కడే ఉండి సాంప్రదాయ భక్తి పాటలు పాడుతూ జంగుబా యిని ఆరాధిస్తారు. తెల్లవారు జామున ఉదయం సంప్రదాయ వాయిద్యాల నడుమ నృత్యా లు చేస్తూ సంబురాలు చేసుకు ని తమ తమ గమ్య స్థానాలకు తిరిగి వెళతారు. జంగుబాయి జాతర సమయంలో దేవతరక్ష ణ కోసం ఎనిమిది గోత్రాలకు సంబంధించిన తెగలు పనిచే స్తాయి. గోత్రాన్ని బట్టి పని విభ జన చేసుకుంటూ ముందుకు సాగుతారు.



## గ్రామ సభల్లో ఇందిరమ్మ ఇండ్లను పర్శి లించిన ఎంపీడీఓ రమాకాంత్

**ఖానాపూర్ జనవరి 6 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండలంలోని బీర్ నంది రంగపేట గ్రామాల్లో మంగళవారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి రమకాంత్ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలతో పాటు గ్రామ కార్యదర్శిలు సర్పంచులను సమీక్షించారు గ్రామాల్లో పారిశుద్దంతోపాటు ప్రభుత్వం తరపున కొనసాగుతున్న నిర్మాణంలో ఉన్న వివిధ పథకాలను త్వరగా పూర్తిచేయాలని ఎంపీడీవో కోరారు ఈ కార్యక్రమంలో బీర్ నంది, రంగపేట,సర్పంచులు నవీన్ యాదవ్, రాధా శేఖర్ తోపాటు ఎంపీ ఓ రత్నాకర్ రావు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ కి నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ అధ్యక్షులు డా నరేష్ జాదవ్



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 6, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ని మం గళవారం ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు డా నరేష్ జాదవ్ మర్యాద పూర్వకంగా కలిశా రు. ఈ సందర్భంగా కలెక్టర్ కు నూతన సంవత్సర శు భాకాం క్షలు తెలిపారు. అనంతరం శాలువా కప్పి సన్మానించారు. అనంతరం జిల్లాలోని దెబ్బ తి న్న సోయా పంటను కొనుగోలు చేయాలని, తక్షణం స్పందించి రైతులకు మేలు చేయాలని ఆ యన కోరారు. ఆయన వెంట గ్రంథల చైర్మన్ మల్లెపూల న ర్సయ్య, బోరిగామ సర్పంచ్ ఆసిఫ్ ఖాన్, దౌలత్ రావు, ప్ర వీణ్ రెడ్డి, మల్యాల కరుణాక ర్, పారూక్ తదితరులు ఉన్నా రు.

## పరామర్శ

**బోథ్, జనవరి 6 (ప్రజా జ్యోతి):** బోథ్ మండలంలోని మర్ల పెల్లి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ ఇటీవల మరణించారు. దీంతో విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ మంగళవారం గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే మండల కేంద్రంలో పలువురు కుటుంబాలకు చెందిన వ్యక్తులు ఇటీవల మరణించారు. దీంతో మృతుల కుటుంబాల సభ్యులైన దొనగిరి రాజు, వంజరి శేఖర్, మాజీ ఎంపిటిసి, శేఖన్న ల కుటుంబాలను పరామర్శించి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కేస్లాపూర్ నాగోబా (నాగదేవత) దర్బార్కు పలువురిని ఆహ్వానించిన డి సిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





**ఖానాపూర్ జనవరి 6( ప్రజా జ్యోతి ):** అదిలాబాద్ జిల్లా ఖానాపూర్ గిరిజన నియోజకవర్గంలోని ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ లో గల గిరిజన ఆరాధ్య దైవం (నాగదేవత ఆలయ) నాగోబా జాతరకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులను ఖానాపూర్ శాసనసభ్యులు ఆదివాసి పోరుబిడ్డ వెడమ బొజ్జుపటేల్ మంగళవారం హైదరాబాదులో ఆహ్వానించారు ఈనెల 18న ప్రారంభం కానున్నా. జాతరకు లక్షలాదిమంది భక్తులు హాజరుకానున్నారని అన్నారు మంగళవారం ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు కేస్లాపూర్ నాగోబా దేవాలయ కమిటీ సభ్యులు, ఆలయ పీఠాధిపతి వెంకటరావు తో కలిసి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ,రాష్ట్ర మంత్రులు సీతక్క జూపల్లి కృష్ణారావు ప్రభుత్వ సలహాదారులువేం నరేందర్ రెడ్డి ని కలిశారు. ఈనెల 18న నాగోబా ఆలయంలో మహా పూజ 22న దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాలకు పెద్దలు పాల్గొనాలని సాధారంగా ఆహ్వానిస్తూ పత్రికను అందజేశారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్ర, చత్తీస్గఢ్ ఇతరత్రా రాష్ట్రాల ప్రజలు పాల్గొని మొక్కుబడును తీర్చుకునే కార్యక్రమం అత్యంత వైభవంగా గిరిజన సాంప్రదాయ సిద్ధంగా అనాదిగా నిర్వహిస్తున్న ఆలయాన్ని సందర్శించి భక్తులు నాయకులు అమాత్యులు పునీతులు కావాలని ఈ సందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొజ్జుపటేల్ కోరారు

## జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిష నర్ తో ఆల్ పొలిటికల్ పార్టీ సమావేశం

**ఆదిలాబాద్ టౌన్, జనవరి 6, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల ఎలక్ట్రోల్ జరిగినా అవకతవకల ను సరి దిద్దాలని వార్డులో సంబంధం లేకుండా ఓట్లు వచ్చిన వాటిని వెంటనే తీసి వేయాలని వార్డు బౌండరీలు తో ఓటర్ జాబితా తయారు చేయాలని ఆల్ పార్టీ ఏక తీర్మానం చేసి వినతి పత్రం సమర్పించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ జదవ్ ఆదే శానుసారం ఈ సమావేశంలో పాల్గొని పలు సూచనలు జిల్లా కలెక్టర్ కి చేశారు.కాంగ్రెస్ పార్టీ తరపున ఆదిలాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపెల్లి నగేష్ పాల్గొన్నారు.



# మాజీ మంత్రి జోగు రామన్న అరెస్ట్ అప్రజాస్వామికం



**పోలీస్ అక్రమ అరెస్ట్ లకు బి ఆర్ ఎస్ నాయకులు భయప దరు**

**ఇచ్చోడ లో బిఆర్ ఎస్ పార్టీ నాయకుల ఆందోళన**

**ఇచ్చోడ, జనవరి 6, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రైతన్నకు మద్దతుగా రంగు మా రినా సొయా పంట వెంటనే కొనుగోలు చెయ్యాలి అని ఆది లాబాద్ బంద్ కు పిలుపు ని చ్చిన మాజీ మంత్రి జోగు రా మన్న ను పోలీసులు అక్రమ అ రెస్ట్ చేయడం అప్రజాస్వామి కం, సిగ్గు చేటు అని, వెంటనే జోగు రామన్నాను విడుదల చెయ్యాలి అని బిఆర్ ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు, రైతుల కోసం నిరసన లు తెలిపితే అరెస్టులు చేస్తా రా అని మండి పడ్డారు.రైతుల తరుపున ప్రభుత్వాన్ని నిలది స్తున్న మాజి మంత్రి జోగు రా మన్న ను బిఆర్ఎస్ పార్టీ నా యకులను అరెస్ట్ చేయడం సి గ్గు చేటు అని వెంటనే జోగు రామన్న ను విడుదల చెయ్యా లి అని డిమాండ్ చేశారు. రం గు మారినా సోయను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చెయ్యాలి అని, చివరి గింజ వరకు ప్రభు త్వమే కొనుగోలు చెయ్యాలని డిమాండ్ చేస్తూ జోగు రామన్న కు మద్దతుగా ఇచ్చోడ మండ ల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాస్తారోకో నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గాడ్గే సు భాష్, పాండురంగ్, రాజేశ్వర్ రెడ్డి, సర్పంచ్ రాథోడ్ రమేష్, సర్వాడే రమేష్, సర్పంచ్ న ర్వాటే ఈశ్వర్, ఉపసర్పంచ్ శిరీష్ రెడ్డి, ప్రవీణ్, సర్పంచ్ ప్రవీణ్, సర్పంచ్ అజిత్, సాబీ ర్, గణేష్, ప్రవీన్, నియాజ్ తదితర మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





## వందశాతం తప్పులేని ఓటర్ జాబితా రూపొందించాలి



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 6, (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఓటర్ జాబితా సవరణను ఎలాంటి తప్పులు లేకుండా చేపట్టి, ఆరోగ్యవంతమైన ఓ టర్ జాబితాను సిద్ధం చేయాల ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధి కారులను ఆదేశించారు. మం గళవారం సాయంత్రం మున్సి పల్ కార్యాలయంలో వార్డు అ ధికారులు, కంప్యూటర్ ఆపరే టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లా డారు. గత మున్సిపల్ ఎన్నిక ల ఓటర్ జాబితాను ఆధారం గా తీసుకొని, వార్డుల వారిగా క్షేత్రస్థాయిలో పర్యటనలు ని ర్వహించి జాబితాను నవీకరిం చాలని సూచించారు. లోకాలి టీ, హౌస్ నంబర్, ఓల్డ్ ఓటర్ లిస్ట్ వివరాలను క్షుణ్ణంగా పరి శీలించి, సంబంధిత ఓటరు వా ర్డు బౌండరీలో ఉన్నారా లేదా అన్న విషయాన్ని నిర్ధారించా లని అన్నారు. ఎలాంటి పొర పాట్లకు తావు లేకుండా ప్రతి నమోదు సరిచూసి వందశాతం తప్పులేని ఓటర్ జాబితాను రూపొందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అద నపు కలెక్టర్ రాజేశ్వర్, శిక్షణ క లెక్టర్ సలోని చాబ్రా, మున్సిప ల్ కమిషనర్ రాజు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీకి నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలిపినడీసీసీ అధ్యక్షులు డా నరేష్ జాదవ్



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 6, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఎ స్పీ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఆదిలాబాద్ డి సిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్ జిల్లా ఎస్పీకి శాలువా కప్పిస న్మానించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్ష లు తెలిపారు. ఈ కార్యక్రమం లో డీసీసీ అధ్యక్షులు డా నరేష్ జాదవ్ వెంట గ్రంథలయ చైర్మ న్ మల్లెపూల నర్సయ్య, బోరి గామ సర్పంచ్ ఆసిఫ్ ఖాన్, బె జ్జంకి అనిల్, దౌలత్ రావు, ప్ర వీణ్ రెడ్డి, మల్యాల కరుణాక ర్, పారూక్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలలో గెలు పొంది ఐ టి డి ఎ ఉట్నూర్ కు మంచి పేరు తీసుకురావాలి



**ఉట్నూరు, జనవరి 6,( ప్రజా జ్యోతి):** రాష్ట్రస్థాయి గిరిజన క్రీడోత్స వాలలో ఉత్తమ ప్రతిభ కనబ రిచి పోటీలలో గెలుపొంది ఐ టి డి ఎ ఉట్నూర్ కు మంచి పే రు తీసుకురావాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అన్నారు. మంగళ వా రం ఉట్నూర్ లోని కొమురం భీ మ్ కాంప్లెక్స్ నుండి ఏటూరు నా గారం లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనేందుకు వెళ్తు న్న క్రీడాకారుల బస్సులకు జెం డా ఊపి పోటీలకు పంపించా రు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అ ధికారి మాట్లాడుతూ ఇటీవల కాలంలో గిరిజన క్రీడ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయిలో పథకాలు సాధించడం అభినం దనీయమని, ఇదే స్ఫూర్తితో రా ష్ట్రస్థాయి పోటీలలో రాణించా లని తెలిపారు. 240 మంది బాల బాలికలు, 31 మంది పి. డి.లు, పి ఈ టీ లు, ప్రధానోపా ధ్యాయులు పోటీలలో పాల్గొ నేందుకు వెళ్లారు. అనంతరం ఈ పోటీలలో పాల్గొని విద్యా ర్థులకు క్రీడా దుస్తులు, డి డి లు, కోచ్ లకు టీ షర్టులను పం పిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షమ శాఖ ఉ పసంచాలకు జాదవ్ అంబాజీ, జిల్లా క్రీడల అధికారి పార్థ సా రథి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.